


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

హిందూ ముస్లిం భాయీ భాయీ అన్నదే టిడిపి సూత్రం. టిడిపి పాలనకు ముందు, తర్వాత అనే విధంగా హైదరాబాద్ వుంది. శంషాబాద్ విమానాశ్రయంతో పాతబస్తీ అభివృద్ధి జరిగింది. ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించింది టిడిపి ప్రభుత్వమే.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# క్లైమాక్స్‌కి చేరిన జగనాసుర రక్తచరిత్ర



**తుది దశలో వివేకా హత్య, కోడికత్తి కేసు విచారణలు**

**టిడిపిపై ఆరోపణలు కట్టుకథలే**

**నిందితుల ఆరోపణలే అందుకు సాక్ష్యం**

**ఫేక్ ప్రచారాలపై ఆత్మరక్షణలో పడిన వైసీపీ**

**న్యాయస్థానాల సాక్షిగా బద్దలవుతున్న 'ఫేక్' బండారం**

వివేకా హత్యకేసులో సీబీఐ దర్యాప్తు వేగం పెంచింది. దీంతో జగనాసుర రక్తచరిత్ర క్లైమాక్స్ కు చేరుకుంటున్నది. ఈ కేసుకు సంబంధించి కీలకంగా భావిస్తున్న వారిని సీబీఐ అరెస్ట్ చేస్తుండటం అధికార పార్టీలో కలకలం రేకెత్తిస్తోంది. రేపో మాపో మరికొన్ని అరెస్ట్ లు జరిగే అవకాశం వుందని ప్రచారం జరుగుతుండటంతో పరువు నిలుపుకు నేందుకు అధికార పార్టీ నానా తంటాలు పడుతున్న సూచనలు కానవస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే వైసీపీ అధినేత, కీలక నేతలతో సోమవారం సమావేశం అయి తదుపరి చర్యలపై చర్చించారు. వివేకా హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకోవడం, ఆ కేసులో డిఫాల్ట్ బెయిల్ పొందిన ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటీషన్ పై న్యాయస్థానం నిర్ణయం వెలువరించే అవకాశం వుండటం, కోడికత్తి కేసు లో ఎన్ ఐ ఎ కోర్టు తుది ఉత్తర్వులు వెలువడనుండటం, కడప ఎంపి అవినాష్ రెడ్డిని సీబీఐ విచారణకు పిలవటం, తదితర

IVలో

## నాడు కర్ఫ్యూ సిటీ.. నేడు వ్యాక్సిన్ నగరం

**- చంద్రబాబు నాయుడు -**

కరోనా వ్యాక్సిన్ తయారితో హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఖ్యాతి

టిడిపి హయాంలో మత సామరస్యం

కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు

15లో



# జగన్ పాలనలో సంక్షోభంలో వ్యవసాయం

**- నారా లోకేష్ వెల్లడి**

- **టిడిపి అధికారంలోకి వచ్చాక పంట పెట్టుబడులు తగ్గిస్తాం**
- **నకిలీవిత్తనాలు సరఫరా చేసిన వారిపై చర్యలు**
- **వేదవతి ప్రాజెక్టును 8 టిఎంసిల సామర్థ్యంతో నిర్మిస్తాం**
- **రైతులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్**



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం, వెంకటాపురంలో రైతులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వేదావతి ప్రాజెక్టును 8 టీఎంసీల సామర్థ్యంతో పనులు చేపడితే ఈ ప్రభుత్వం 4 టీఎంసీలకు తగ్గించడమే కాకుండా పనులు చేపట్టలేదు. టీడీపీ అధికారంలోకి రాగానే పనుల్లో వేగం పెంచి సామర్థ్యం మళ్లీ 8 టీఎంసీలకు పెంచుతాం. ఆలూరు నియోజకవర్గంలో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. మా దాహం తీర్చండని దారి పొడవునా ప్రజలు అడుగుతున్నారు. ఆలూరులో టీడీపీ గెలవకపోయినా చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు చిన్నచూపు చూడలేదు. నగరడోన ప్రాజెక్టుకు భూసేకరణ కూడా చేశాం. కానీ

Vలో

## బ్రహ్మారెడ్డికి వీడని వేధింపులు: మాచర్లలో ఉద్రిక్తత

మాచర్ల టిడిపి ఇన్ ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డిని వేధింపులకు గురి చేయడం పోలీస్ లు ఇంకా మానుకోలేదు. మంగళవారం బ్రహ్మారెడ్డి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఘనంగా వేడుకలు జరపాలని, భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆయన అభిమానులు నిర్ణయించుకున్నారు. ఒకవైపు

2లో



మన ఎంపీ హత్యకేసు ఆరోపణలో, ఎమ్మెల్సీపై దళితుడి హత్యకేసు, ఇక మన ఎమ్మెల్యేలపై వున్న కేసులేమో.....

# లాబీయిస్ట్‌తో సమావేశం ఎవరి భవిష్యత్ కోసం?

**సమాధానం చెప్పాలని వర్ల రామయ్య డిమాండ్**

- **వివేకా కేసు దర్యాప్తు అధికారులు అప్రమత్తంగా వుండాలి**
- **న్యాయవ్యవస్థ, సిబిఐలు మీరనుకున్నట్టు దిగజారలేదు**
- **ఇలాంటి పనులు చేసేందుకా ప్రజలు మిమ్మల్ని గెలిపించింది?**
- **వివేకా హత్యను రాజకీయ లబ్ధికోసం వాడుకున్నారు**
- **విలేకరుల సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**



లాబీయిస్ట్ విజయ్ కుమార్‌తో తానేం మాట్లాడింది. ముఖ్యమంత్రి తక్షణమే ప్రజలకు బహిర్గతం చేయాలి అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. లాబీయిస్ట్ విజయ్ కుమార్, అతన్ని నడిపిస్తున్న అవినీతి, అధికార ప్రతిరూపాలైన పెద్దల ఉచ్చులో పడకుండా వివేకా హత్యకేసు విచారణలోని పెద్దలు, ప్రముఖులు అప్రమత్తంగా ఉండాలి అని ఆయన కోరారు. టిడిపి కేంద్ర

IVలో

ప్రత్యేకం

చైతన్యరథం

# మండుటెండల్లో లోకేష్‌కు ఘనస్వాగతం



ఆలూరు: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కర్నూలు జిల్లాలో విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఆలూరు నియోజకవర్గం ఎంకె కొట్టాల నుంచి 73వరోజు పాదయాత్ర ప్రారంభం కాగా, దారిపొడవునా యువనేతకు ఘనస్వాగతం లభించింది. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఆలూరు నియోజకర్గ ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలు



చెప్పుకున్నారు. గుడిమిర్ల శివార్లలో గొర్రెల కాపర్లను కలిసిన లోకేష్ వారి సమస్యలను తెలుసుకున్నారు.



వెంకటాపురం వద్ద రైతులతో ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకాలు విన్నారు. దారిపొడవునా యువనేతను వివిధ వర్గాల ప్రజలు కలిసి వినతిపత్రాలు సమర్పించారు. కర్నూలు జిల్లా ఎపియుడబ్ల్యుజె ప్రతినిధులు కలిసి తమ సమస్యలను విన్నవించారు.



రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం అన్నివర్గాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి యువనేత ముందుకు సాగారు. గుండ్లకొండలో లోకేష్ కు పార్టీ నేతలు, కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు.



అనంతరం బుర్రకుంట గ్రామంలోకి ప్రవేశించిన లోకేష్ కు మహిళలు స్వాగతం పలికి, తమ సమస్యలు చెప్పుకున్నారు. వెంకటాపురంలో భోజన విరామస్థలంలో వైసీపీ నేతల చేతిలో భూమి కోల్పోయిన బాధితులు లోకేష్ ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం పాదయాత్ర ప్రారంభించి పల్లెదొడ్డి గ్రామ శివార్లలోని విడిది కేంద్రానికి లోకేష చేరుకున్నారు.



యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

20 క్వింటాల మిర్చికి నిప్పు పెట్టారు

-దాసరి వెంకటేశ్, అంగస్కల్, ఆలూరు

మూడెకరాల్లో బాడిగ రకం మిర్చిపంట సాగు చేస్తే మొదటి కోతలో 20 క్వింటాళ్లు వచ్చింది. ఎండిన తర్వాత కల్లంలో మండెగా ఏర్పాటు చేశా. మధ్యాహ్నం అన్నం తినడానికి ఇంటికెళ్లి వచ్చే సరికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. 20 క్వింటాల మిర్చి పంట అగ్నికి ఆహుతైంది. ఫోటోలు కూడా వ్యవసాయాధికారులకు ఇచ్చాం. రూ.3 లక్షలకు పైగా పెట్టుబడి అయింది. ఇప్పటికీ రూపాయి కూడా పరిహారం లేదు. ఎవరు నిప్పుపెట్టారో పోలీసులు ఇప్పటికీ గుర్తించలేదు.

అగ్రిగోల్డ్ బాధితులను పట్టించుకోవడం లేదు

-బాధిత మహిళ, ఆలూరు

నేను అగ్రి గోల్డ్ లో లక్షరూపాయలు డిపాజిట్ చేశా. వైసీపీ గెలిస్తే బాధితులను ఆదుకుంటారని చెప్తే వైసీపీకి ఓటు వేశా. పది వేల లోపు ఉన్నవాళ్లలో కొంతమందికి



మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు దాని ఊసే లేదు. జగన్ మాటలు నమ్మి మోసపోయాం.

ఎకరాకు పంటబీమా వచ్చింది వెయ్యే!

- కె.హనుమన్న, ఆస్పరి



నాకున్న ఐదెకరాలతో పాటు మరో పదెకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నా. పదెకరాల్లో పత్తి, ఎకరన్నరలో వరి, మూడున్నర ఎకరాల్లో జొన్ననాటాను. మొత్తానికి రూ.2.20 లక్షలు పెట్టుబడి అయింది.



గతఏడాది వర్షాభావం కారణంగా పత్తిపంట పోతే ఎకరాకు వెయ్యిచొప్పున పరిహారం ఇచ్చారు. ఈసారి పత్తికి సరైన ధర లేకపోవడంతో ఇంట్లోనే ఉంచా. పత్తి క్వింటాను రూ.6 వేలకు అడుగుతున్నారు..రూ.8 వేలు అయితేనే పెట్టుబడి, కూలీ ఖర్చులు వస్తాయి. ప్రస్తుతం కూలీ రూ.4 వందలు ఉంది.



చైతన్యరథం

# వైసీపీ భూకబ్జాలపై సిట్ ఏర్పాటు చేస్తాం

**- నారా లోకేష్ వెల్లడి**



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి నేతల భూకబ్జాలపై సిట్ ఏర్పాటుచేసి. బాధితులకు న్యాయం చేస్తాం. వైసిపి నేతలు ఆక్రమించిన పేదల భూములను తిరిగి ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం పత్తికొండ నియోజకవర్గం అల్లుగుండు గ్రామానికి చెందిన ఊరవాకిలి వెంకటేష్ అనే వ్యక్తి లోకేష్ ను కలిసి తన సమస్యను వివరించారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అనుచరుడు తన 3.55 ఎకరాల భూమిని కబ్జా చేశాడని. తమ భూమి తమకు ఇప్పించాలని వినతిపత్రం అందజేశాడు. మా ముత్తాత ఊరవాకిలి బోడెన్న 1960 లో సర్వే నంబర్ 207/1 లో 3.55ఎకరాల భూమిని కొనుగోలు చేయగా. మా నాన్నవాళ్లకు వంశపారంపర్యంగా ఆ పొలం వచ్చింది. ఆ పొలాన్ని మా గ్రామంలోని ఊరవాకిటి పుల్లన్నకు 10ఏళ్ల క్రితం కౌలుకు ఇచ్చారు. 2018 నుండి పుల్లన్న కౌలు ఇవ్వడం ఆపేశాడు. ఎందుకు ఇవ్వడం లేదని అడిగితే. పొలం నాదని అడ్డం తిరిగాడు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పొలానికి సంబంధించి పట్టాపాస్ పుస్తకాన్ని దొంగపత్రాలు సృష్టించాడు. దీనిపై నా తండ్రి రాతపూర్వకంగా వెల్దుర్తి పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. కానీ పుల్లన్న నాపైన, నాతండ్రిపైన పోలీస్ స్టేషన్ లో రివర్స్ కేసుపెట్టి మమ్మల్ని పోలీసులతో కొట్టించారు. ఊరవాకిటి పుల్లన్నకు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి. ఎమ్మెల్యే కొడుకు రామ్మోహన్ రెడ్డి, ఇతర వైసిపినేతలు అండగా నిలబడ్డారు. మా భూమికోసం మేం కోర్టుకు వెళ్లగా. డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. కోర్టులో కేసు నడుస్తున్నా భూమిలో పుల్లన్న ప్లాట్లు వేసి. అమ్మేందుకు ప్రయత్నించాడు. మేం కర్నూలుజిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తే సివిల్ కేసులతో మాకు సంబంధం ఉండదు కోర్టులో తేల్చుకోండని పంపేశారు. కేసు కోర్టులో నడుస్తున్న సమయంలో నా తండ్రి 2022 ఏప్రిల్ 29న రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కేసు నా తండ్రిపేరు మీదే నడుస్తోంది. మా పెదనాన్న వాళ్లు ఇద్దరు ఎమ్మెల్యేకు భయపడి మాకు సహకరించడం లేదు. మా పొలాన్ని ఆక్రమించినవాళ్లు మమ్మల్ని చంపేస్తామని బెదిరిస్తున్నారు. మాకు పొలం తప్ప వేరే జీవనాధారం లేదు. మా పొలాన్ని మాకు ఇప్పించి ఆదుకోండి అని విజ్ఞప్తి చేశారు. దానిపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రజల ఆస్తులకు రక్షణ కరవైంది. ప్రభుత్వ ఆస్తులతోపాటు ప్రైవేటు ఆస్తులను కూడా వైసిపి నేతలు కబ్జా చేస్తున్నారు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# జర్నలిస్ట్ సమస్యలపై సీనియర్ పాత్రికేయులతో కమిటీ

**నారా లోకేష్ వెల్లడి**



టిడిపి అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలపై సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేసి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం. జర్నలిస్టులకు గతంలో మాదిరిగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం కర్నూలు జిల్లా ఎపిడబ్ల్యూజె సంఘం ప్రతినిధులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. ఆర్.ఎన్.ఐ కలిగిన ప్రతిపత్రిక, అర్హత ఉన్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులివ్వాలి. జర్నలిస్టుల హెల్త్, ఇన్సూరెన్స్ స్కీమ్ లను పునరుద్ధరించాలి. అర్హులైన జర్నలిస్టులకు 3సెంట్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలి. తెలంగాణ తరహాలో కార్పొరేట్ వైద్యశాలల్లో ఉచితవైద్యం అందించాలి. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచితవిద్య అందించాలి. తమిళనాడు,బీహార్ రాష్ట్రాల తరహాలో 55ఏళ్లు నిండిన జర్నలిస్టులకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలి. కర్నూలులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల్లో మట్టితవ్వకాలను నిలిపివేయాలి. జర్నలిస్టుల స్థలాల్లో రోడ్లు,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. జర్నలిస్టులపై దాడుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. కరోనాబారిన పడి చనిపోయిన జర్నలిస్టుల కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థిక సాయం అందించాలి అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్ట్ సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ తమ వైఫల్యాలు. అక్రమాలను ఎండగట్టే మీడియాపై విషం కక్కుతున్నాడు. తమకు అనుకూలంగా లేని చానళ్ల సిగ్నల్స్ కట్ చేయడం, పత్రికలకు అక్రిడిటేషన్లు నిలిపేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి మోసం చేశాడు. కర్నూలులో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాల్లో వైసిపి నేతలు అక్రమమైనింగ్ చేయడం దారుణం.



# రేషన్ అక్రమార్కులపై చట్టపరంగా చర్యలు

**నారా లోకేష్ వెల్లడి**

రేషన్ బియ్యంలో అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలపై అధికారంలోకొచ్చాక చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగలమ్ పాదయాత్రలో భాగంగా సోమవారం ఆలూరు నియోజకవర్గం గుండ్లకొండ గ్రామస్తులు లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. గుండ్లకొండ గ్రామంలో రేషన్ బియ్యం నాలుగు నెలలుగా సరిగా ఇవ్వడం లేదని. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి బియ్యం అందరికీ రావడం లేదని. పేదల బియ్యాన్ని వైసీపీ నేతలు దారి మళ్లిస్తున్నారని ఆ గ్రామస్తులు ఆరోపించారు. మా బియ్యం మాకు వచ్చేలా చేయండి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. పేదల బియ్యాన్ని కూడా వైసీపీ నేతలు దోచేస్తున్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి రూ.6,700 కోట్ల అవినీతికి వైసీపీ ప్రభుత్వం పాల్పడింది ఇంటింటికీ రేషన్ వాహనాలు కొనుగోలులో రూ.2 వందల కోట్లు దోచేశారని లోకేష్ ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి రాగానే పేదలందరికీ రేషన్ కార్డుల జారీతోపాటు. పారదర్శకంగా రేషన్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

**నారా లోకేష్ హామీ**



టిడిపి అధికారంలోకి వచ్చాక పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం ఆలూరు నియోజకవర్గం గుడిమిరాళ్ళ గ్రామంలో రైతులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. టమాటా పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. జగన్ చెప్పిన టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ హామీ నెరవేరలేదు. డ్రిప్ సబ్సిడీని రద్దు చేశారు. ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. మా గ్రామంలో తుమ్మలచెరువు. నిమ్మలబండ చెరువు ఉన్నాయి. వాటికి నీరు ఇచ్చి, మా రైతులకు సాగునీరు అందించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి రైతు రాజ్యం తెస్తానని చెప్పి రైతులేని రాజ్యంగా మారుస్తున్నారు. మోటార్లకు మీటర్లు పెట్టి రైతు మెడకు జగన్ ఉరితాళ్లు బిగిస్తున్నాడు. పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. సబ్సిడీపై డ్రిప్ ను రద్దు చేశారు. సబ్సిడీపై డ్రిప్ ఇస్తాం. టమోటా. ఉల్లిరైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటాం. పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి చెరువులన్నింటికీ నీళ్లిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# బి.టెక్ రవికి భద్రత కల్పించాలి

**- డిజిపికి చంద్రబాబు లేఖ**

కడప జిల్లా నేత, మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి కి భద్రత తొలగించడంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బిటెక్ రవికి భద్రత కల్పించాలని కోరుతూ డీజీపీకి ఆయన లేఖ రాశారు. ఎమ్మెల్సీగా పదవీ కాలం ముగిసిందనే కారణంతో బిటెక్ రవి భద్రతను తొలగించడం సరికాదు. 2006 నుంచి బిటెక్ రవికి 1 ప్లస్ 1 సెక్యూరిటీ కవర్ ఉందని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి రవికి నిరంతరం బెదిరింపులు ఉన్నందున భద్రత కొనసాగిందని చెప్పారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన బిటెక్ రవికి 2+2 భద్రత కల్పించారు. అయితే ఎమ్మెల్సీ పదవీకాలం ముగియడాన్ని సాకుగా చూపి అతని భద్రతను తొలగించారు. పట్టభద్రుల నియోజకవర్గానికి పోలింగ్ జరిగిన మార్చి 13వ తేదీన అతని కాన్వాయ్‌పై గూండాలు దాడి చేశారు. దాడిలో అతని కారు ధ్వంసమైంది. రవి త్రుటిలో తప్పించుకున్నారని ఆయన అన్నారు. బిటెక్ రవిని రాజకీయ ప్రత్యర్థులు భౌతికంగా తొలగించే ప్రమాదం ఉందని, వివేకా హత్య కేసులో బిటెక్ రవిని నిందితుడిగా చేర్చాలని ఆయన రాజకీయ ప్రత్యర్థులు కూడా ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి సమయంలో బిటెక్ రవికి ఏదైనా హాని జరిగితే పోలీసులు, ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కడప జిల్లాలో రాజకీయ పరిస్థితుల కారణంగా బిటెక్ రవికి తగిన భద్రత కల్పించాలని ఆయన కోరారు.

చైతన్యరథం

# లాబీయిస్ట్‌తో సమావేశం ఎవరి భవిష్యత్ కోసం?

(మొదటిపేజి తరువాయి)

కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడారు. ఈ వ్యవహారంలో లాబీయిస్ట్ విజయ్ కుమార్ ఇప్పుడేం చేయబోతున్నారు? జగన్ తరుపున వివేకా హత్యకేసు వ్యవహారంలో తలదూర్చిన లాబీయిస్ట్ విజయ్ కుమార్ ఏక్షణంలో ఎవరినైనా కలవొచ్చు. హత్యకేసు విచారణలో భాగస్వాములైన అధికారుల్ని, వారిపై అధికారుల్ని కలవొచ్చు. వారంతా విజయ్ కుమార్ లాంటి వారిని దరిచేరనీయకుండా, వివేకాహత్య కేసు విచారణ సక్రమంగా పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని వర్ల రామయ్య కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన శశిధర్ తండ్రికే ద్రోహం చేసిన దుర్మార్గుడు. ఉచ్ఛనీచాలు తెలియనివాడు. ఏదిమంచో ఏదిచెడో తెలియని మనిషి అలాంటి వారంతా కలిసి జగన్మోహన్ రెడ్డి కార్యాన్ని చక్కబెట్టేందుకు సిద్ధమయ్యారు అని ఆరోపించారు. అన్నీదారులు మూసుకుపోయాక లాబీయిస్ట్ లను రంగంలోకి దించినా ఉపయోగంలేదని భారతదేశ న్యాయవ్యవస్థ, దర్యాప్తుసంస్థ సీబీఐ ఇంకా తాను అనుకునే స్థితికి దిగజారలేదని ముఖ్యమంత్రి గ్రహించాలని కోరారు. జగన్ కు దేవుడిచ్చిన అన్నయ్య అయిన గాలిజనార్ధన్ రెడ్డి గతంలో బెయిల్ పొందడానికి సీబీఐ జడ్జికి రూ.100కోట్ల లంచం ఇచ్చి పట్టుబడ్డాడు. ఆ వ్యవహారంలో సీబీఐ జడ్జి పట్టాభిరామారావు బలయ్యారు. అదే కోవలో ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి, లాబీయిస్ట్ విజయ్ కుమార్ ద్వారా ఎవరిని బలిచేయబో తున్నాడు అని వర్ల రామయ్య ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేయడానికేనా జగన్మోహన్ రెడ్డిని, ఆయనపార్టీని గెలిపించి ప్రజలు ముఖ్యమంత్రిని చేసింది? విజయ్ కుమార్ ఎవరో, తనఇంటికి వచ్చి ఏం మాట్లాడారో ముఖ్యమంత్రి తక్షణమే ప్రజలకు చెప్పాలి. విజయ్ కుమార్ కు ముఖ్యమంత్రి ఏంపని అప్పగించారు.. ఎవరిని మేనేజ్ చేయమని చెప్పారో చెప్పాలి. జగన్మోహన్ రెడ్డితీరు, ఆలోచనావిధానం ఎలాఉంటుందో ఇప్పటికైనా ప్రజలుఆలోచించాలి. లాబీయిస్ట్ లతో తానెందుకు సమావేశమైంది ముఖ్యమంత్రి ప్రజల ముందు పెట్టకపోతే, హంతకుల్ని కాపాడటానికే ఆయన పదవిలో ఉన్నారని ప్రజానీకం భావించాల్సి వస్తుందని ఆయనన్నారు. వివేకాహత్యజరిగిన రోజురాత్రి అవినాశ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి ఓఎస్టీకి ఫోన్ చేసి, జగన్ తో, ఆయన సతీమణి భారతిరెడ్డి అటెండర్ కి ఫోన్ చేసి ఆమెతో ఏం మాట్లాడారనేది కూడా తేలాలి. త్వరలోనే ఈ కేసులో ముఖ్యమంత్రి దంపతులకు కూడా సీబీఐ నోటీసులువస్తాయని ఆయన చెప్పారు. అవినాశ్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలను కాపాడటానికి ముఖ్యమంత్రి ఎన్నో సార్లు ఢిల్లీకివెళ్లాడు, బడ్జెట్ సమావేశాలు జరుగుతుంటే, ఎవరికీ చెప్పకుండా ఢిల్లీకి వెళ్లాడు. అర్ధరాత్రి, అపరాత్రి అనిలేకుండా ప్రత్యేకవిమానాల్లో పరుగులు తీశాడు. ఎన్ని చేసినా, ఎంతచేసినా భాస్కర్ రెడ్డి, అవినాశ్ రెడ్డి ల అరెస్ట్ ను ముఖ్యమంత్రి ఆపలేడని తాము ఇదివరకే చెప్పినట్టే జరిగింది. ప్రజలందరి చూపు ఇప్పుడు తాడేపల్లి రాజప్రాసాదం వైపే ఉందన్నారు. మంత్రి ఆదిమూలపు సురేశ్ వ్యాఖ్యలు ఆయనకే చేటుచేయబోతున్నాయి. చట్టం తనపనితాను చేసుకుపోతుంది అని మంత్రి అన్నవెంటనే, సజ్జల స్పందించాడు. దానివల్లే రేపోమాపో సురేశ్ మంత్రి పదవి ఊడనుందని రామయ్య స్పష్టంచేశారు.

వివేకాహత్యకేసులో వై.ఎస్.భాస్కర్ రెడ్డి, అవినాశ్ రెడ్డి రిమాండ్ కు వెళ్తారని ముఖ్యమంత్రికి ముందే తెలుసు. ఎందుకంటే తనబాబా య్ వివేకానందరెడ్డిని చంపిన ఘటనలో భాస్కర్ రెడ్డి, అవినాశ్ రెడ్డిలే ప్రధానసూత్రధారులు. లేకపోతే హత్యజరిగినరోజు అర్ధరాత్రి అవినాశ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డికి ఫోన్ చేసి, జగన్ తో ఏం మాట్లాడాడు? భారతిరెడ్డి అటెండర్ నవీన్ కి ఫోన్ చేసి ఆమెతో మాట్లాడాడు. ఏంమాట్లాడారు? వివేకాహత్యను తన రాజకీయలబ్ధికి వాడుకొని ప్రజల్ని ఏమార్చి, సానుభూతితో జగన్ లబ్ధిపొందాడు అనడానికి ఇంతకంటే రుజువేం కావాలి? సానుభూతి కోసం, రాజకీయలబ్ధికోసం ముఖ్యమంత్రి ఏమైనా చేస్తాడు అని వర్ల రామయ్య చెప్పారు. జగన్మోహన్ రెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డి చనిపోయారు. మరోబాబాయ్ భాస్కర్ రెడ్డి, ఇది వరకు జగన్ ఉన్న చంచల్ గూడజైల్లో ఉన్నారు. వై.ఎస్.భాస్కర్ రెడ్డి, వై.ఎస్.అవినాశ్ రెడ్డిల ను రక్షించడానికి, వారు అరెస్ట్ కాకుండా చూడటానికే జగన్ తలకిందులుగా తపస్సు చేసి, భగీరథప్రయత్నాలు చేశారు. చట్టం చాలా బలమైనది. దాని పని అదిచేస్తుంది. తన తమ్ము డు, బాబాయ్ కోర్టులో నిర్దోషులుగా బయటకు వస్తారని జగన్ భావించలేదు. ఢిల్లీ యాత్రలతో ఫలం దక్కలేదని భావించిన జగన్ చివరకు, తనవాళ్లను రక్షించుకోవడానికి దిగ్రేట్ లాబీయిస్ట్ విజయ్ కుమార్ ను రంగంలోకి దించారు అని వర్ల రామయ్య వివరించారు.

వాస్తుశాస్త్రం, హస్తసాముద్రికంలో నిష్ణాతుడైన విజయ్ కుమార్ కు కొంతమంది పెద్దలతో పరి చయాలున్నాయి. ఢిల్లీ, ఇతరరాష్ట్రాల్లోని పెద్దపెద్దతలకాయలతో తనకున్న పరిచయాలతో వి జయ్ కుమార్ లాబీయింగ్ చేస్తుంటారని, రాజీలు చేస్తారని, తిమ్మినిబమ్మిని బమ్మిని తిమ్మి ని చేస్తారని చెప్పుకుంటున్నారు. అలాంటి సీఎం విజయ్ కుమార్ నిన్నఉదయం 10.30 నిమిషాలకి, మైసూర్ విమానాశ్రయం నుంచి ప్రత్యేకవిమానంలో పీ.శశిధర్ (ఆంధ్రాకుచెందిన ప్రముఖకాంట్రాక్టర్ కుమారుడు) హెచ్.పీ.బసవరాజు, సతీశ్ లతో కలిసి గన్నవరం విమానాశ్ర యానికి వచ్చారు. వారు11.40కి విమానాశ్రయానికి వచ్చేటప్పటికి వారి కోసం ప్రత్యేకంగా ఒకకారు సిద్ధంగా ఉంది. ఆకారుతో పాటు మరోపోలీస్ పైలట్ వాహనంకూడా సిద్ధంగా ఉంది.

విమానాశ్రయానికి వచ్చాక వారికోసం సిద్ధంగా ఉంచిన ప్రత్యేకకారులో లాబీయిస్ట్ విజయ్ కుమార్, శశిధర్ లు మాత్ర మే తాడేపల్లి ప్యాలెస్ కు చేరుకున్నారు. వారు ముఖ్యమంత్రి ఇంటికివెళ్లిన కారునంబర్ కూడా సక్రమంగా కనీకనిపించకుండా ఉందని చెప్పారు. ఆ కారు ఆఘమేఘాలమీద ముఖ్యమంత్రి నివాసానికిచేరింది. వారు నేరుగా ముఖ్యమంత్రి ఇంట్లోకి వెళ్లిపోయి, సాయంత్రం 5.30నిమిషాలవరకు అక్కడేఉన్నారు. అక్కడే భోజనంకూడా చేశారు. సాయంత్రం 5.30నిమిషాలతర్వాత ఆ ఇద్దరూ ముఖ్యమంత్రి నివాసం నుంచి బయలుదేరి గన్నవరం ఎయిర్ పోర్ట్ కు వెళ్లారు. అక్కడనుంచి వారువచ్చిన ప్రత్యేక విమానంలో తిరిగి రాత్రి 7.00గంటలకు హైదరాబాద్ వెళ్లిపోయారు. మైసూర్ నుంచి వచ్చినవారు అక్కడికి వెళ్లకుండా హైదరాబాద్ వెళ్లడమేంటి? విజయ్ కుమార్, శశిధర్ లతో ముఖ్యమంత్రి సమావేశమైన సమయంలో ఏ అధికారి, మంత్రికూడా లోనికి వెళ్లింది లేదు. (కావాలంటే రికార్డులు చెక్ చేసుకోండి) అని వర్ల రామయ్య వివరించారు. విజయ్ కుమార్, శశిధర్ లు ముఖ్యమంత్రితో ఏం మాట్లాడారు. వారు ముఖ్యమంత్రిని ఏంకోరికలు కోరారో తెలియాలి. తనబాబాయ్, తన తమ్ముడు రిమాండ్ కువెళ్లకుండా చూడాలని, రిమాండ్ కు వెళ్తే ఏదోరకంగా బెయిల్ ఇప్పించాలని ముఖ్యమంత్రి, లాబీయిస్ట్ విజయ్ కుమార్ తో చెప్పారా?

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సమావేశానంతరం మరలా విజయ్ కుమార్, శశిధర్ లు గన్నవరం విమానాశ్రయం నుంచి నేరుగా ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వెళ్లిపోయారు. మైసూర్ నుంచి వచ్చినవారు, తిరిగి అక్కడికి వెళ్లకుండా, హైదరాబాద్ లో దిగి తమకార్యాచరణ మొదలెట్టారు. విజయ్ కుమార్ బృహత్తర కార్యక్రమం వై.ఎస్.భాస్కర్ రెడ్డిని బయటకు తీసుకురావడమే. వై.ఎస్.భాస్కర్ రెడ్డి, అవినాశ్ రెడ్డిలను రక్షించడానికే జగన్మోహన్ రెడ్డి, లాబీయిస్ట్ విజయ్ కుమార్ ను రంగంలోకి దించారు అని వర్ల రామయ్య చెప్పారు. కాదని ముఖ్యమంత్రిచెప్పగలరా? ముఖ్యమంత్రి లాబీయిస్ట్ విజయ్ కుమార్‌తో సమావేశమైంది రాష్ట్ర భవిష్యత్ కోసమా? లేక ప్రజల ఉజ్వల భవిష్యత్ కోసమా? అని ఆయన ప్రశ్నించారు.

# క్లైమాక్స్‌కి చేరిన జగనాసుర రక్తచరిత్ర

(మొదటిపేజి తరువాయి)

పరిణామాలతో సోమవారం అంతా ఉద్విగ్న వాతావరణం చోటుచేసుకున్నది. అయితే ఎన్ ఐ ఎ కోర్టు కేసు విచారణను 20వ తేదీకి వాయిదా వేసింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో అవినాష్ రెడ్డిని మంగళవారం ఉదయం హాజరు కావాల్సిందిగా సీబీఐ కోరింది. అయితే అవినాష్ రెడ్డి అరెస్ట్ పై సందేహాలు ఇంకా సమసిపోలేదు.

తాజా పరిణామాల నేపథ్యంలో ఒక విషయం స్పష్టం అయింది. వివేకా హత్య, కోడికత్తి కేసు లు రెండింటిలోనూ వైసీపీ నేతలు ఆరోపించినట్టుగా టిడిపికి ఏవిధమైన సంబంధం లేదని రుజువయింది. ఆ రెండు సంఘటనలలో నూ వైసీపీ నాయకులు టిడిపి, దాని అధినేత చంద్రబాబు చేసిన ప్రచారాలు, ఆరోపణలు అన్నీ 'ఫేక్' అని స్పష్టం అయింది. 2019 ఎన్నికలలో రాజకీయ లబ్ధికోసమే ఆ సంఘటనలను టిడిపికి అంటగట్టి గోబెల్స్ ప్రచారం చేసిన వైనం బహిర్గతం అయింది. వివేకా హత్య కేసులో గుండెపోటు, అక్రమ లావాదేవీలు, ఆస్తి వివాదాలు, నిందితుని కుటుంబ సభ్యుల లైంగిక వేధింపులు తదితర కారణాలు వున్నాయని, ప్రస్తుతం నిందితులుగా వున్నవారే పలు రకాల ప్రచారం చేశారు. అయితే వారిలో ఏ ఒక్కరూ ఎన్నికల ముందు ప్రచారం చేసిన విధంగా టిడిపి పైన ఆరోపణలు చేయకపోవటం గమనార్హం. టిడిపి పై ఉద్దేశపూర్వకంగా కట్టుకథలు అల్లి ఎన్నికలలో సానుభూతి ఓట్లు పొందిన వైసీపీ నాయకులు దీనిపై సమాధానం చెప్పాల్సిన అవసరముంది. ఒక కన్ను ఇంకొక కన్నును పొడిచిందా? లేక ఒక చేయి ఇంకొక చేతిని నరికిందా? అన్న విషయం పై మరి కొద్దిరోజుల్లోనే న్యాయదేవత సాక్షిగా స్పష్టత రానున్నది. అధికార పార్టీ నిజస్వరూపం బయట పడటంతో ప్రజలు వాస్తవాన్ని గ్రహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టిడిపి ప్రతిష్ట మరింతగా పెరుగుతున్నది అనటంలో సందేహం లేదు.

## అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మిస్తాం

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మిస్తాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం ఆలూరు నియోజకవర్గం నెలతమలి గ్రామస్తులు లోకేష్ ను కలిసి వారి సమస్యలు విన్నవించారు. గత ప్రభుత్వంలో మా గ్రామానికి సీసీ రోడ్లు మంజూరయ్యాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ రోడ్లను రద్దు చేశారు. మీరు అధికారలోకి వచ్చాక మాకు సీసీ రోడ్లను నిర్మించాలి అని కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి గ్రామాలను దోచుకోవడం తప్ప పనులు చేసింది లేదు. వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. టీడీపీ అధికారంలో ఉండగా గ్రామాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం అని చెప్పారు.

# జగన్ పాలనలో సంక్షోభంలో వ్యవసాయం









(మొదటిపేజి తరువాయి)

ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆలూరులో టీడీపీని ఆదరించండి, వేదావతి, నగరడోన ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేస్తాం. ప్రతి ఇంటికీ తాగు నీరందించే బాధ్యత తీసుకుంటాం.టమోటా ధర రోజుకో విధంగా మారుతోంది. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పాడు..కానీ రైతులకు వచ్చింది క్రాప్ హాలిడే మాత్రమే. కోల్డ్ స్టోరేజ్ లేకపోవడంతో రైతులు బాధ పడుతున్నారు. రూ.110 కోట్లతో టమోటా వాల్యూ చైన్ పథకాన్ని గతంలో రూపొందించాం. దాన్నీ ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. టమోటాకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

**జగన్ పాలనలో సీమరైతులకు అన్యాయం**

సీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ సీమ రైతులకు ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్ ఎత్తేశాడని ఆరోపించారు. నామమాత్రం సబ్సిడీతో నాసిరకం డ్రిప్ ఇస్తున్నారు. పత్తిరైతులు దారుణంగా నష్టపోయారు. రైతు రాజ్యం తెస్తానని జగన్ ఊదరగొట్టారు. ఇప్పుడు రైతు లేని రాజ్యంగా చేశాడు. మోటార్లకు మీటర్ల అగ్రిమెంట్లపై సంతకం పెట్టొద్దు. మీరు పగలగొట్టండి. మీకు అండగా మేముంటాం. ఎప్పుడూ లేని విధంగా రైతుల ఆత్మహత్యల్లో ఏపీ మూడోస్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నకిలీ విత్తనాలు సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. వ్యవసాయ మంత్రి కాకాణి కోర్టు దొంగ. జగన్ తోడు దొంగలందరూ సీబీఐ విచారణలో ఉన్నారు. రైతుల దగ్గరకు ఏనాడైనా మంత్రి వచ్చాడా? పెట్టుబడి తగ్గిస్తేనే రైతులకు లాభాలు వస్తాయి. బీమా సొమ్ము రైతులకు ఇవ్వాలన్న దానిపై సీఎం ఏనాడూ సమీక్షించలేదు. మేమొచ్చాక పాత బీమా విధానాన్ని ప్రవేశపెడతాం. కేంద్రంతో పోరాడి ఉపాధి కార్మికులకు గతంలో వేతనాలు పెంచాం..చేతినిండా పని కల్పించాం. హార్టికల్చర్ ను ఉపాధిహామీతో అనుసంధానం చేశాం. సబ్సిడీతో పశుగ్రాసం అందించాం. కర్నూలు జిల్లాకు పెట్టుబడులు తెచ్చేందుకు కర్నూలు చుట్టూ ఏపీఐఐసీ క్లస్టర్ ఏర్పాటు చేశాం. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటాం. కర్నూలు జిల్లాలో వలసలు నిలువరిస్తాం అని వివరించారు.

**కర్నూలు జిల్లాలో ప్రతిఎకరాకు నీరిస్తాం**

టిడిపి అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి కర్నూలు జిల్లాలో ప్రతిఎకరాకు సాగునీరిస్తామని లోకేష్ చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు జగన్ నిలిపేశాడు. టిడిపి హయాంలో హంద్రీనీవా 90 శాతం పనులు పూర్తిచేస్తే మిగిలిన 10 శాతం కూడా జగన్ ప్రభుత్వ పూర్తి చేయలేకపోయింది. రూ.150 కోట్లు ఖర్చు చేస్తే పనులు పూర్తవుతాయి..కానీ ఈ ప్రభుత్వం చేయడం లేదు. గోదావరి మిగులు జలాలను సీమకు తెస్తే ఇక్కడి రైతులు బంగారం పండిస్తారు. సీమలో పాదయాత్ర పూర్తయ్యాక సుదీర్ఘంగా చర్చించి రాయలసీమకు ఏం చేయాలనేది మేనిఫెస్టోలో పెడతాం. రాయలసీమ రైతాంగం మాత్రమే కాదు ఇతర ప్రాంతాల్లో రైతులు కూడా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు నష్టపోతున్నారు. గతంలో ఖరీఫ్ సీజన్‌లో 45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం సేకరిస్తే జగన్ ప్రభుత్వం కేవలం 35 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించింది. పైగా ఇంకా రైతులకు ధాన్యం బకాయిలు పూర్తిగా చెల్లించలేదన్నారు.

**రబీలో ధాన్యం పరిస్థితి ఏమిటి?**

రబీ లో జగన్ ప్రభుత్వం అసలు ధాన్యం కొనుగోలు పాలసీనే ప్రకటించలేదు. అసలు ఎంత ధాన్యం కొంటారో చెప్పలేని దుస్థితి ఉంది అని లోకేష్ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో రబీలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటే. కేవలం 2.5 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనడానికి ప్రభుత్వం సిద్ధం అవుతుంది. పైగా డబ్బులు లేవని చెబుతుంది. దీని వలన వ్యాపారస్తులు అంతా సిండికేట్ అయ్యే ప్రమాదం ఉంది. తద్వారా వరి రైతులకి ఎవలేని నష్టం జరిగే ప్రమాదం ఉంది. రైతులు పండించిన ప్రతి గింజా కొంటాను అన్న జగన్ హామీ ఏమయ్యింది? రబీ ధాన్యం సేకరణ పాలసీ ప్రకటించాలి. మొదట ఎవరు వస్తే వారి ధాన్యం మాత్రమే కొంటాము అనే ప్రభుత్వ విధానం కరెక్ట్ కాదు. దీని వలన రైతులు తీవ్ర నష్టం కలుగుతుంది. రైతులందరి దగ్గరా ప్రభుత్వం ధాన్యం సేకరించాలి అని డిమాండ్ చేశారు.

**రైతులతో ముఖాముఖి**

నగరడోన రిజర్వాయర్ ను పూర్తి చేసి సాగునీరు అందించాలి. వేదవతి ప్రాజెక్టు సామర్థ్యాన్ని 4 టీఎంసీలకు తగ్గించారు. 8 టీఎంసీల సామర్థ్యం ఉంచాలి. నష్టాలతో రైతులు వలసపోతున్నారు. వలసలు నివారించాలి. టమోటా, ఉల్లి రైతులను ఆదుకోవాలి. టమోటాలు రోడ్డున పోసి నిరసన తెలిపినా మంత్రి తొక్కించుకుంటూ పోతున్నారు తప్ప పట్టించుకోవడం లేదు. నకిలీ విత్తనాలతో రైతులు దారుణంగా నష్టపోయారు..విత్తనాలు సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం అందలేదు. జింకలబెడద ఎక్కువగా ఉంది..వాటిని అడవులకు తరలించాలి అని రైతులు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

**తిరుమలయ్య, రామదుర్గం :** నగరడోన రిజర్వాయర్ ద్వారా గ్రామాల్లోని చెరువులకు నీళ్లు నింపాలి. పనుల్ని ఈ ప్రభుత్వం చేపట్టడం లేదు. మీరొచ్చాక పూర్తి చేయండి.

**రాజశేఖర్, టమోటా రైతు :** టమోటాకు గిట్టుబాటు ధర లేక రోడ్లపై పారబోస్తున్నాం. మా దగ్గర కిలో రెండు రూపాయలకు కొంటున్నారు. వాళ్లు బాక్సు వందల్లో అమ్ముకుంటున్నారు. ఆస్పరి మండలంలో వలసలు ఎక్కువయ్యాయి. టమోటా జ్యూస్ పరిశ్రమపై ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నిరసన తెలిపే సమయంలో టమోటాలు రోడ్లపై పడేస్తే బెంజ్ మంత్రి తొక్కుకుంటూ పోయారు తప్ప స్పందించలేదు.

**సుమన్ యాదవ్ :** వేదవతి ప్రాజెక్టును టీడీపీ హయాంలో 8 టీఎంసీల సామర్థ్యంతో చేపట్టారు. కానీ ఈ ప్రభుత్వం 4 టీఎసీంలకు తగ్గించింది..అయినా పనులు చేపట్టలేదు.

**లక్ష్మణ్ యాదవ్ :** మేము ఉల్లిసాగు చేస్తాం. గతంలో మాకు క్వింటాకు రూ.250లు సబ్సిడీ అందేది. కానీ ఇప్పుడు రావడం లేదు. ఉల్లిరైతులను ఆదుకోవాలి.

**బి.ఆంజనేయులు, దేవనకల్లు :** సంక్రాంతి తర్వాత ఈ ప్రాంతం నుండి వలసలు ఎక్కువయ్యాయి. ఉపాధి హామీ కూలీలకు పని చేసిన మేర కూలీ అందడం లేదు. కుటుంబాలను పోషించుకునేందుకు సుదూర ప్రాంతాలకు వలసవెళ్తున్నాం. కార్మిక శాఖా మంత్రిగా ఉన్న జయరాం పట్టించుకోవడం లేదు. **కె.మాధవులు :** 6 మండలాల్లో 15 వేల ఎకరాల్లో పత్తి నాటాము. నకిలీ విత్తనాలు ఇష్టానుసారంగా రైతులకు ఇచ్చారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. చంద్రబాబు సోలార్ పంపుసెట్లు ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆలూరు పరిధిలో 16 మంది రైతులు చనిపోయారు.

# జీవాలకు ఉచిత వైద్యం, మందులు

- నారా లోకేష్ హామీ









టిడిపి అధికారంలోకి వచ్చాక జీవాలకు ఉచిత వైద్యం, మందులు అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం ఆలూరు నియోజకవర్గం గుడిమిర్ల శివార్లలో పొలాల్లో గొర్రెలను మేపుకుంటున్న వేంకటేశు, బాలమద్ది వద్దకు వెళ్లి లోకేష్ వారి సమస్యలు స్వయంగా తెలుసుకున్నారు. మాకు 300గొర్రెలు ఉన్నాయి. ప్రతిరోజూ వాటిని పొలం తోలుకెళ్లి మేపుకుంటాం. వేసవికాలం గొర్రెలు ఎక్కువసేపు ఎండలో ఉండలేవు. ఇంటివద్దే వాటిని మేపాల్సి ఉంటుంది. పొలాల్లో నీళ్లు దొరకడంలేదు. వాటికి మేత కొని వేసే స్థోమత సరిపోవడం లేదు. వాటికి వ్యాధులు వస్తే ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచిత వైద్యం అందడం లేదు. ప్రభుత్వం ఇన్సూరెన్స్ లు చేయించడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించండి అనివారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక గొర్రెలు, మేకలు పెంపకందారులు తీవ్రంగా నష్టపోతున్నారు. జీవాలకు ఉచిత మందుల పంపిణీ నిలిపేశాడు. ప్రభుత్వ పశువైద్యశాలల్లో కనీసం మందుబిళ్లలు కూడా దొరకడం లేదు. జీవాల పెంపకందారులే మందులు, వ్యాక్సిన్లు కొనుక్కుని, వైద్యం చేయించాల్సివస్తోంది. సబ్సిడీపై మేత పంపిణీ చేస్తాం. జీవాలను ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడేందుకు సబ్సిడీపై షెడ్లు నిర్మిస్తాం. ప్రతి జీవానికి ఇన్సూరెన్స్ చేయించి ఆర్థికంగా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

చైతన్యరథం

## రాజకీయ కుట్రలకు పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయండి: వర్ల



టిడిపిపై ఫేక్ వీడియోతో దుష్ప్రచారం చేసిన మన్విత్ కృష్ణారెడ్డిపై సిఐడికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య ఫిర్యాదు చేసారు. సిఐడి ఛీఫ్‌ను తన కార్యాలయంలో కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదును వర్ల రామయ్య అందజేసారు. వర్లతో పాటు సిఐడి అడిషనల్ డీజీ విజయకుమార్ ను కలిసిన జీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, హెచ్.ఆర్.డి సభ్యులు ఎస్.పి సాహెబ్. ఫేక్ వీడియోలతో వైసీపీ సోషల్ మీడియా సభ్యులు టిడిపిపై దుష్ప్రచారం చేస్తున్నారు. తాజాగా రామాల మన్విత్ రెడ్డి.... కృష్ణ చౌదరి అనే పేరుతో టిడిపి కార్యకర్తలా ఫేక్ వీడియో విడుదల చేసి టిడిపిపై దుష్ప్రచారం చేశారు. మన్విత్ కృష్ణారెడ్డి కరుడుగట్టిన వైసీపీ మద్దతుదారుడు. టిడిపి గుర్తులను, చంద్రబాబు నాయుడు గారి ఫోటోలను బ్యాక్ డ్రాప్ లో వాడుకుని ఫేక్ వీడియో రూపొందిం చాడు. ప్రాంతీయ విద్వేషాలు, వివిధ కులాలు, సామాజిక వర్గాలలో టిడిపిపై వ్యతిరేకత వచ్చేలా వీడియో చేసి దుష్ప్రచారం చేశాడు.కులాలను, కులవృత్తులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశాడు. టిడిపి నాయకుడి వేషంలో తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నట్లు ప్రజలను నమ్మింపచేసేలా మన్విత్ కృష్ణారెడ్డి వీడియోలో మాట్లాడాడు. తప్పుడు వార్తలను ప్రచారం చేయడంలో వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సజ్జల భార్గవ్ రెడ్డి సిద్ధహస్తుడు. ఇటువంటి తప్పుడు వీడియోలు ప్రచారం చేయడంలో రాజకీయ కుట్ర దాగిఉంది. మన్విత్ కృష్ణారెడ్డితో పాటు తప్పుడు వీడియోలతో దుష్ప్రచారాలు చేస్తూ రాజకీయ కుట్రలకు పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన జగన్: సయ్యద్ రఫీ



రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారిందని, నెట్ వర్క్ ఆసుపత్రులు ఏపీ ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు వైద్యం అందించడంలేదని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని ఆర్థికసమస్యలతో అనారోగ్యంతో ప్రజలునానా అవస్థలు పడుతున్నారని. 2000 నెట్ వర్క్ ఆసుపత్రుల్లో 900 వరకు ప్రైవేట్ ఆసుపత్రులున్నాయని, నెట్ వర్క్ ఆసుపత్రులకు జగన్ ప్రభుత్వం రూ.750 కోట్లు చెల్లించాల్సి ఉందని టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ చెబుతున్న ఆరోగ్యశ్రీ పథకం అమలు కేవలం సాక్షి దినపత్రికలోని ప్రకటనలకే పరిమి తమైంది. ఆరోగ్యశ్రీ కింద రూ.7338కోట్లు ఖర్చుపెట్టామన్న జగన్ మాటలు పచ్చిఅబద్ధం. "ప్రభుత్వ ఉద్యోగులు చేయించుకున్న వైద్యానికి సంబంధించి, వారికి ఈ ప్రభుత్వం రూ.100 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. జగన్ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పాడెకట్టేసిందనే చెప్పాలి. అబద్ధాలు చెప్పడంలో జగన్ ది అందెవేసిన చెయ్యి. ఆరోగ్యశ్రీ కింద రూ.7338కోట్లు ఖర్చుచే సినట్టు ఇటీవలే జగన్ చెప్పాడు. అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచిస్తూ, సాక్షిదినపత్రికలో వాటినే అక్షరాలరూపంలో ప్రజలసొమ్ము దుర్వినియోగంచేసి మరీ అచ్చేయిస్తున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వమిచ్చే ఆయుష్మాన్ భారత్ నిధులతోనే ఇన్నాళ్లు ఆరోగ్యశ్రీని నడిపిం చింది. అదికూడా లేకపోవడంతో ఇప్పుడు జగన్ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాల్లో దీపంలా మార్చింది. నెట్ వర్క్ ఆసుపత్రులు తమబకాయిలకోసం ప్రభుత్వంపై ఒత్తిడితెస్తున్నాయి. ఆరోగ్యశ్రీ కింద వైద్యంచేయించుకున్న రోగులకు డబ్బులిస్తాంగానీ, ఆసుపత్రులకు ఇవ్వ మని ఇటీవల జగన్ చేసిన ప్రకటనకూడా ఆరోగ్యశ్రీ పథకాన్ని నీరుగార్చింది. టీడీపీహయాంలో ఆరోగ్యశ్రీకి ద్వారా ఎంతసొమ్ము కేటాయించి, ఎంతమందికి వైద్యసేవలు అందిందారో చెప్పగలం. తనప్రభుత్వంలో ఎన్నికోట్లు వెచ్చించి, ఎందరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాడో జగన్ చెప్పగలడా? టీడీపీహయాంలో ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) కి నిధులు కేటాయింపులు ఇబ్బడిముబ్బడి గాజరిగాయి. ఆ నిధుల్లో 40శాతం సొమ్ము రోగులఆపరేషన్లకు, 35శాతం సొమ్ము ఆసుపత్రులకు ఇచ్చేవారు. మిగిలినసొమ్మును బోధనాసుపత్రులకుచెల్లించేవారు. జగన్ ప్రభుత్వంలో అవేవీ జరగడంలేదు. ఆఖరికి ప్రభుత్వాసుపత్రుల్లో సర్జరీలు జరగడమే గగనమైంది. సాధార ణ ఇంజక్షన్లు, పారాసెట్మాల్ వంటి టాబ్లెట్లు కూడా ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమికఆరోగ్య కేంద్రాల్లో లభించడంలేదు. ఒకపక్కప్రభుత్వాసుపత్రుల్ని నిరుపయోగంగా మార్చిన జగన్, ఇటీవల ఆర్భాటంగా ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ప్రారంభించాడు. ఆ పథకం ఒక అపహాస్యం గా మారిందనే చెప్పాలి. ప్రాథమికఆరోగ్య కేంద్రాల్లో ఇద్దరు వైద్యులుండాల్సింది ఒక్కరే ఉంటున్నారు. మరోపక్క 108, 104 వైద్యసేవలు ప్రజలకు అందకుండా పోయాయి. రాష్ట్ర వైద్యారోగ్యశాఖపై జగన్ మాటలు కోటలుదాటుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలకు ఎలాం టి వైద్యం అందడంలేదు. ప్రభుత్వఆసుపత్రుల్లో వైద్యులు, మందులు, సరైన సౌకర్యాలు లేక పోవడంతో పేదలు నరకయాతన అనుభవిస్తున్నారు.టీడీపీహయాంలో ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) కింద కోటి20లక్షలమందికి నాణ్యమైన వైద్యసేవలు అందాయి. జగన్ ప్రభుత్వంలో ఈ 4ఏళ్లలో ఎంతమందికి మెరుగైనవైద్యం అందిం దో చెప్పగలరా. ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియాసొమ్ము ఎలాగైతే తాడేపల్లి ప్యాలెస్ కు చేరుతుందో, ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, వైసీపీఎమ్మెల్యేలు అత్యవసర వైద్యసేవలకోసం హైదరాబాద్ బాట పడుతున్నారు. కరోనాసమయంలో మంత్రులు చికిత్సకోసం హైదరాబాద్, బెంగుళూ రు వంటి నగరాలకు వెళ్లారు. సామాన్యప్రజలు ప్రాణాలు కాపాడుకోవడానికి హైదరాబాద్ కు వెళ్లాలనుకంటే అక్కడిప్రభుత్వం అడ్డుకుంది. ఆ సమయంలో కేసీఆర్ తో మాట్లాడి, ఏపీ ప్రజలకు మెరుగైనవైద్యం అందేలాచేయడంలో కూడా జగన్ విఫలమయ్యాడు. కరోనా సమ యంలో ప్రజలకు సరైనవైద్యం అందించలేక జగన్ చాలామందిని బలితీసుకున్నాడు. ప్రజలు చస్తే ఛస్తారు..నాకేంటి అన్న అహంకారంతో ముఖ్యమంత్రి ఉన్నాడు. టీడీపీహయాంలో ఎన్టీ ఆర్ వైద్యసేవ ద్వారా కోటి20లక్షలమందికి మెరుగైన వైద్యం అందించారు. తనప్రభుత్వంలో జగన్ ఎంత మందికి నాణ్యమైన వైద్యం అందించాడో చెప్పగలడా? అని రఫీ ప్రశ్నించారు.

## బట్టబయలైన జగన్ రెడ్డి హత్య రాజకీయం

తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర



జగన్ రెడ్డి హత్య రాజకీయం బట్టబయలైందని, వివేకానంద రెడ్డి హత్య కేసులో భాస్కర్ రెడ్డి అరెస్టుతో జగన్ రెడ్డి గుండెల్లో గుబులు పట్టుకుందని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర వ్యాఖ్యానించారు. సోమవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాబాయి వివేకాను హత్య చేయించింది టీడీపీనేనని, చంద్రబాబుపై నేరం మోపి 2019 ఎన్నికల్లో లబ్ధి పొందారని అన్నారు.ఎప్పటికైనా వాస్తవాలు వెలుగుచూస్తాయనే విషయాన్ని జగన్ రెడ్డి అండ్ కో ఇతరులపై ఇష్టమొచ్చినట్లు నింధారోపణలు చేశారు. సాక్షాత్తు అసెంబ్లీలో ముఖ్యమంత్రి హోదాలో ఒక కన్ను, ఒక వేలు అంటూ సామెతలు చెప్పి ప్రజలు చెవులో పూలు పెట్టే ప్రయత్నం చేశారు. జగన్ రెడ్డి చేతులకు అంటిన రక్తపు మరకలను టీడీపీపై వివేకానందరెడ్డి అల్లుడు, కూతురుపై పులమాలనే ప్రయత్నిం చేశారు. ఈ కేసులో అవినాష్ రెడ్డిని సైతం ముద్దాయిగా చేర్చారని, రేపో మాపో అవినాష్ రెడ్డి అరెస్ట్ కాక తప్పదన్నారు. ఈ కేసులో అసలు దోషుల్ని శిక్షించాలని వివేకా కూతురు సునీత తన ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన తీరు అభినందనీయమన్నారు. సొంత తల్లికి, చెల్లికి భరోసా కల్పించలేని వాడు, రాష్ట్ర ప్రజలకు ఏ రకంగా భరోసా కల్పిస్తాడని సుచిత్ర ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వైయస్ భాస్కర్ రెడ్డి అరెస్టుపై నోరు విప్పాలని, చేసిన తప్పును ఒప్పుకుని న్యాయస్థానానికి, ప్రజలకు క్షమాపణ చెప్పి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## విద్యాదీవెన, వసతి దీవెన ఇవ్వకుండా చదువులెలా సాగుతాయి?

### మానం ప్రణవ్ గోపాల్

సంక్షేమ క్యాలెండర్ ప్రకారం వసతి దీవెన నిధులు విడుదల చేయకుండా వెనుక బడిన, బడుగు బలహీన వర్గాల విద్యార్థులను సీఎం జగన్ రెడ్డి మోసం చేశారని టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మానం ప్రణవ్ గోపాల్ విమర్శించారు. టీడీపీ హయాంలో డైట్ చార్జీలు నెలకు రూ. 1,450, కాస్మోటిక్స్ చార్జీలు నెలకు 500 చొప్పున 10నెలలకు రూ. 19,500 ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి లబ్ధి చేకూరేది కాని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వసతి దీవెన కింద రూ.20,000 అని చెప్పి ఇంత వరకు ఏ ఒక్క సంవత్సరం రూ.10వేలకు మించి ఇవ్వలేదు. అది కూడా అడ్డమైన నిబంధనలతో లబ్ధిదారుల సంఖ్యను తగ్గించారు. ఏటా రెండు దఫాలుగా ఇస్తామని ప్రకటించి ఇందులో సగమే చెల్లిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారు. ఇప్పటి వరకు 4 ఏళ్లల్లో 3 సార్లు మాత్రమే రూ.10వేలు ఇచ్చారు. 2019-20లో ఫిబ్రవరి 21, 2020న రూ.10వేలు, 2020-21లో మార్చి 28, 2021న రూ.10వేలు, 2021-22 మార్చి 08, 2022న రూ.10వేలు మాత్రమే అందించారు. 2022-23లో ఒక్క విడతల వసతి దీవెన విడుదల చేయలేదు. ఫీజులతో పోలిస్తే విద్యార్థులు వసతి దీవెన రూపంలో ఎక్కువగా నష్టపోయారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్, డిగ్రీ పాలిటెక్నిక్, ఐటీఐ, ఇతరత్రా కోర్సుల్లో సుమారు 15లక్షల మందికిపైగా విద్యార్థులు చదువుతున్నారు. వారికి సుమారు రూ.2,500 కోట్లు వసతి దీవెన కింద చెల్లించాలి. కానీ తొలి విడత కింద సగం నగదు విడుదల చేసి, రెండో సగం ఆపేస్తున్నారు. అంటే విద్యార్థుల వసతి దీవెనలో ప్రభుత్వం ఏటా రూ.1300 కోట్లు మిగుల్చుకుంటోంది. ప్రైవేట్, ఎయిడెడ్, అన్ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు 2020-21 విద్యా సంవత్సరం నుంచి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలు నిలిపివేస్తూ జీవో నెం. 77ను విడుదల చేశారు. దీనితో 1.7 లక్షల మందిలో 80 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేశారని అన్నారు.

# వాషింగ్టన్ డీసీలో ఘనంగా ఉగాది ఉత్సవాలు







తెలుగు భాషను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కృష్ణ లాం అన్నారు. జీడబ్ల్యూటీసీఎస్ (బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం) ఆధ్వర్యంలో శోభాకృత ఉగాది ఉత్సవాలు అత్యంత ఆహ్లాదకరంగా, మరెంతో రమణీయంగా, అంగరంగవైభవంగా జరిగాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వేద పండితుల ఆశీర్వచనాలతో కార్యక్రమం ప్రారంభమైంది. వాషింగ్టన్ డీసీ ప్రాంతంలోని ప్రవాసాంధ్రులు వేలాదిగా, ఉల్లాసంగా, ఉద్వేగంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. విందు, వినోదం, నృత్యం, నాట్యం, సంగీతం, సాహిత్యం మధ్య సాంస్కృతిక కార్య క్రమాలు అత్యంత సుందరంగా జరిగాయి. తెలుగువారి అభిరుచులకు తగ్గట్లుగా పసందైన విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకుని లైవ్ బాండ్ మ్యూజికల్ కన్సర్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షులు కృష్ణ లాం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సతీష్ వేమన, సత్యనారాయణ మన్నె, మన్నవ సుబ్బారావు, మూల్పూరి వెంకట్రావు, డా.హేమప్రసాద్ యడ్ల, స్టేట్ డెలికేట్ సుహాస్ సుబ్రహ్మణ్యం, బుటా జిజి రాజ్, గంటి భాస్కర్, బాబూ రావు సామల, విష్ణు కల్వాల, నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రముఖ గాయని శ్రీమతి సునీత ఉపద్రష్ట బృందం తమ పాటలతో ప్రేక్షకులను మైమరపించారు.ఈ సందర్భంగాడబ్ల్యూటీసీఎస్ చేస్తున్న సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. సునీత సినీ నేపథ్య గాయనిగా తన 25 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకోవడాన్ని పురస్కరించుకుని ఆమెను ఘనంగా సత్కరించి "సుమధుర సుస్వర సుహాసిని" బిరుదు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా కృష్ణ లాం మాట్లా డుతూ.. అందరికీ శోభాకృత నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. భాషను, ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. తీపి, చేదు కలిసిందే జీవితం. ఈ ఉగాది ప్రారంభం నుంచి అందరి జీవితాలు ఆనందమయం కావాలన్నారు. జీడబ్ల్యూటీసీఎస్ లాంటి సుదీర్ఘ చరిత్ర ఉన్న సంస్థకు అతి చిన్న వయసులో నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. తెలుగువారి అందరికీ వివిధ రూపాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అందజేయాలన్నదే మా అభిలాష, మీరిస్తున్న ప్రోత్సాహం, ఆశీస్సులు మమ్మల్ని మరింత ఉత్సాహ పరుస్తున్నాయి. మా సంస్థ పట్ల భవిష్యత్ లోనూ ఇలాంటి ఆదరణే చూపాలని కోరుకుంటున్నానన్నారు.

సతీష్ వేమన మాట్లాడుతూ.. ఉగాది కొత్త ఆలోచనలు, సరికొత్త ఆశయాలు మీ జీవితాల్లో నింపాలని ఆకాంక్షిస్తున్నాను. తెలుగు జాతి అస్థిత్వాన్ని, ప్రత్యేకతను చాటిచెప్పేది ఉగాది పండుగన్నారు. సత్యనారాయణ మన్నె మాట్లాడుతూ.. తెలుగుదనానికి అద్దంపట్టే పండుగ ఉగాది. చాలా కాలం నుంచి ఇక్కడున్న తెలుగు వారందరికీ చక్కటి వినోదాన్ని, వికాసాన్ని జీడబ్ల్యూటీసీఎస్ అందజేస్తోందన్నారు. మన్నవ సుబ్బారావు మాట్లా డుతూ.. సుదీర్ఘ చరిత్ర కలిగిన జీడబ్ల్యూటీసీఎస్ క్రమం తప్పకుండా తెలుగువారి అస్థిత్వాన్ని కాపాడుకుంటూ అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రపంచ తెలుగుదనాన్ని ఒక గొడుకు కిందకు చేర్చి వారి మధ్య సామాజిక సంబంధాలను బలోపేతం చేస్తున్నారన్నారు.

మూల్పూరి వెంకట్రావు మాట్లాడుతూ.. సంక్రాంతి సంబరాలకు ధీటుగా ఉగాది వేడుకలను నిర్వహించారు. భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు జీడబ్ల్యూటీసీఎస్ ద్వారా చేపట్టాలన్నారు. ఫ్యాషన్ షోస్, రాఫెల్స్, ఫోటో బూత్స్, కిడ్స్ ఆర్ట్ కాంపిటీషన్, షాపింగ్ స్టాల్స్, డాజ్లింగ్ కల్చరల్ ఫెర్ఫార్మెన్సెస్, వంటి అనేక సాంస్కృతిక, క్రీడా, వినోద కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని అలరించాయి.చిన్నారుల తల్లిదండ్రులకు, ప్రేక్షకులకు ఈ కార్యక్రమం ఒక మధురానిభూతిని మిగిల్చింది. ఈ కార్యక్రమంలో నరేన్ కొడాలి, సుశాంత్ మన్నె, విజయ్ అట్లూరి, సుష్మ అమృతలూరి, రవి అడుసుమిల్లి, భాను మాగులూరి, ప్రవీణ్ కొండక, శ్రీనివాస్ గంగా, యాష్ బొద్దులూరి, శ్రీవిద్య సోమ, కార్తీక్ కోమటి, ఫణి తాళ్లూ రు, ఉమాకాంత్ రఘుపతి, రాజేష్ కాసరనేని, శ్రీమతి సుధ పాలడుగు, సత్య సూరపనేని, రమాకాంత్ కోయ, రామ్ చౌదరి ఉప్పుటూరి తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడేం సమాధానం చెబుతావు జగన్ ?

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్

వివేకా హత్య కేసులో చిక్కుముడి వీడుతోందని, ఈ కేసులోని పెద్ద తలల్ని ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయని, ఇన్నాళ్లుగా టీడీపీపై ఆరోపణలు చేస్తూ చంద్రబాబు, లోకేష్‌లపై అంబడాలు వేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి భాస్కర్ రెడ్డి  అరెస్టు పై ఏం సమాధనం చెబుతారు? అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ నిలదీశారు. వై.ఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టు, అవినాష్ రెడ్డికి మరోసారి సీబీఐ విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడంతో తాడేపల్లి ప్యాలెస్‌లోని పెద్దలకు అరెస్టు భయం పట్టుకుందన్నారు. వివేక హత్యను సానుభూతిగా వాడుకొని గత ఎన్నికల్లో లబ్ధి పొందిన జగన్ రెడ్డి నిజస్వరూపం బట్టబయలైందన్నారు. వివేకా హత్య కేసును టీడీపీకి అంటగడుతూ చంద్రబాబుపై చేసిన ఆరోపణలకు ముఖ్యమంత్రి జగన్ క్షమాపణ చెప్పాలన్నారు. హత్య కేసులో చెల్లికి న్యాయం చేయలేని జగన్... రాష్ట్రానికి సీఎంగా ఉండేందుకు అనర్హుడని వెంటనే ఆయన తన పదవీకి రాజీనామా చేయాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.

**వైసీపీ నాయకుడు రామాల మన్విత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి**

లోకేష్ యువగళం పాదయాత్ర ప్రభంజనాన్ని చూసి వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని, కాబట్టే ఫేక్ ప్రచారానికి తెరతీశారని పాతర్ల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కులం, ప్రాంతం, వర్గాల మధ్య చిచ్చు పెట్టేలా సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. కడపకు చెందిన రామాల మన్వత్ కృష్ణారెడ్డి అనే వైసీపీకి చెందిన నాయకుడు తాను టీడీపీ సానుభూతిపరుడిలా టీడీపీ జెండా మెడలో వేసుకుని అడ్డమైన ఆరోపణలు చేస్తూ ప్రజల్లో లేనిపోని అనుమానాలు రెకెత్తించేలా ప్రయత్నం చేయడం నీచమైన చర్య అని అన్నారు. ఎవరెన్ని చెప్పినా వచ్చే ఎన్నికల్లో



టీడీపీ విజయం సాధించడం ఖాయమని, టీడీపీ ఇమేజ్ ని దెబ్బతీసేలా వ్యవహరించిన కృష్ణా రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీని దెబ్బకొట్టాలని చూస్తున్న వైసీపీ నాయకుల విషప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మొద్దని, ఇలాంటి వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని రమేష్ కోరారు.

చైతన్యరథం

# చంద్రబాబు పర్యటనకు అదనపు భద్రత కల్పించాలి

## డీజీపీకి అచ్చెన్నాయుడి లేఖ



నేటి నుంచి ప్రారంభం కానున్న చంద్రబాబు నాయుడి కడప, ప్రకాశం, పల్నాడుల పర్యటనకు అదనపు భద్రత ఏర్పాట్లు కల్పించాలంటూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు డీజీపీకి రాసిన లేఖలో కోరారు. చంద్రబాబు నాయుడు గారు ఎన్.ఎస్.జి భద్రత కల్గిన నాయకులు. చంద్రబాబు పర్యటన వివరాలను తేదీలతో సహా లేఖలో పేర్కొన్న అచ్చెన్న. 18 న కడప పర్యటన . 19 న ప్రకాశం జిల్లా గిద్దలూరు పర్యటన. 20 న మార్కాపురం పర్యటన . 21 న ఎర్రగొండపాలెం పర్యటన . ఏప్రిల్ 20 న చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కావడంతో మార్కాపురంలో పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే పరిస్థితి ఉన్నది. చంద్రబాబు నాయుడి సమావేశాలపై రాజకీయ ప్రత్యర్థులు, అసాంఘిక శక్తులు టార్గెట్ చేసే ప్రమాదం ఉన్నది. కావున అదనపు భద్రతా ఏర్పాట్లు చేయగలరు.

చంద్రబాబు నాయుడి పర్యటనకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోగలరు.




# వినుకొండలో వైసిపికి భారీ షాక్

## కన్నా సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి కీలక నేతలు

వినుకొండలో వైసిపి భారీ షాక్ తగిలింది. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జివి.ఆంజనేయులు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జోరందుకున్నాయి. గంధం కోటేశ్వరరావు బ్రదర్స్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వినుకొండ 6 వ వార్డు కౌన్సిలర్ గంధం కృష్ణవేణి భర్త కోటేశ్వరరావు. గంధం సుబ్బారావు వారి అనుచరులు సుమారుగా 400 మంది వైసిపికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలోకి చేరారు.



సత్తెనపల్లిలో సోమవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తదితరులు.

# మార్గదర్శిపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు

## కింజరాపు రామ్మోహన్ నాయుడు



ఫేక్ కంపెనీలు పెట్టి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన జగన్‌రెడ్డి మార్గదర్శిపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రజల సొమ్ము దోచుకుని ఫేక్ కంపెనీలు పెట్టి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన సీఎం జగన్ రెడ్డి మార్గదర్శిపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి షెల్ కంపెనీల మాదిరి మార్గదర్శి రాత్రికి రాత్రి పుట్టొకొచ్చిన సంస్థ కాదు. 6 దశాబ్దాలకు పైగా డిపాజిట్ల దారుల విశ్వాసం చూర గొని అవినీతికి తావు లేకుండా ప్రయా ణం సాగిస్తోంది. షెల్ కంపెనీలు, ఫేక్ కంపెనీలే పెట్టి వేల కోట్ల అవినీతికి పాల్పడ్డ జగన్ రెడ్డికి మార్గదర్శి విలువ ఏం తెలుస్తుంది? జగన్ రెడ్డి కేవలం ఈనాడు పత్రికలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతున్నారన్న కక్ష్యతోనే అక్రమ కేసులు బనాయించారు. పైగా దానిపై మాట్లాడిన న్యాయవాదులకు సీఐడీ నోటీసులు ఇస్తారా? రాష్ట్రం ఏమైనా జగన్ రెడ్డి తాత జాగీరా? ప్రజలెవరూ వైసీపీ ప్రభుత్వ అక్రమాల్ని, జగన్ రెడ్డి నియంతృత్వాన్ని ఖండించకూడదా? చిట్ ఫండ్ యజమాని తన కమీషన్ ను పెట్టుబడిగా పెట్టుకోవచ్చని 1982 చిట్ ఫండ్ చట్టమే చెబుతోంది. కేవలం కంపెనీ ఆర్జించే కమీషన్, ఇతర ఆదాయ నిల్వలను మ్యూచువల్ ఫండ్స్, షేర్లు మొదలైన వాటిలో పెట్టుబడులుగా పెట్టారు. మార్గదర్శి చిట్ ఫండ్ రహిత వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని చెప్పడం అర్ధరహితం. జగన్ రెడ్డి అక్రమ కేసులు మార్గదర్శిని ఏం చేయలేవు. పాలన గాలికొదిలి అరాచక పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు



పమిడిముక్కల మండలం పమిడిముక్కల గ్రామంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కృష్ణా జిల్లా పర్యటన నేపథ్యంలో సన్నాహక సమావేశం నిర్వహించిన పామర్రు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు గారు,మండల సీనియర్ నాయకులు,పార్లమెంట్ నాయకులు,నియోజకవర్గం నాయకులు, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా సావనీర్, వెబ్ సైట్ కమిటీ వారు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా తదితరులు

# వైసిపి అస్యత ప్రచారాలపై చర్యలు తీసుకోండి: టీడీపీ నేతలు



ఓటమి భయంతోనే వైకాపా అసత్య ప్రచారాలకు తెరలేపిందని, సమాజాన్ని తప్పు దోవ పట్టిస్తున్న సాక్షి దినపత్రిక, వైకాపా సోషల్ మీడియా పైన చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని టిడిపి ఎస్సి సెల్, తెలుగుయువత తెలుగుమహిళ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ యువనేత జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై అసత్య ప్రచారం "దళితులు పీకిందేమి లేదు " పేరుతో తాను చేయని వ్యాఖ్యలను చేసినట్లుగా సాక్షి దినపత్రికలో మరియు వైకాపా సోషల్ మీడియా ఆధ్వర్యంలో చేస్తున్న విష ప్రచారాన్ని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ తరుపున జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్‌బాబు, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మిల నేతృత్వంలో గుంటూరు ఎస్పీ కార్యాలయంలోని స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వాన, రాష్ట్ర తెలుగుమహిళా ఉపాధ్యక్షురాలు నేపక పద్మ, రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి కంభంపాటి శిరీష, మీనాక్షి,శివ జ్యోతి,తెలుగుయువత ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు,ఎస్సి సెల్ నాయకులు బత్తుల భాస్కర్, చింకా శివ, కుమార్ ,ఉపేంద్ర తథితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



https://www.telugudesam.org/

నారా లోకేష్ పాదయాత్రతో జగన్ మోహన్ రెడ్డి గుండెల్లో రైళ్ళు, దళితులు, బీసీల మధ్య చిచ్చుపెట్టడమే జగన్ రెడ్డి లక్ష్యం. వైకాపా మీడియా కో ఆర్డినేటర్ సజ్జల భార్గవ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి.

- పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే

## పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం: వై బి వి రాజేంద్రప్రసాద్



అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పండిందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ ఆరోపించారు. ఉత్తరాంధ్ర పర్యటన లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణానికి విచ్చేసిన ఆయన ముందుగా శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు అధ్యక్షతన రాజకీయాలకతీతంగా పాల్గొన్న సర్పంచుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడంలో భాగంగానే కొత్తగా గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లను నియమించి సర్పంచులను, ఎంపీటీసీలను ,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారని ఆరోపించారు .రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకొని కేంద్ర ప్రభుత్వం 14,15వ ఆర్థిక సంఘం ద్వారా 12,918 గ్రామ పంచా యతీలకు విడుదల చేసినటువంటి 8660 కోట్ల రూపా యల నిధులను తిరిగి సర్పంచుల పి. ఎఫ్ .ఎం. ఎస్ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ నిధుల మళ్లింపునకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్, కార్యదర్శులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గ్రామ సచివాలయాలను, వాలంటీ ర్లను సర్పంచుల ఆధీనంలోకి తీసుకురావాలన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ లకు రూ 15వేలు, ఎంపీపీ, జడ్పిటిసి లకు రూ 30 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, ఉపాధి హామీ నిధులు గతంలో మాదిరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## చిరు వ్యాపారస్తులకు తక్షణమే న్యాయం చేయాలి : కోరాడ రాజబాబు



భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం వేములవలస కూడలిలో నేషనల్ హైవే వారు నిర్మించిన రోడ్డు, బ్రిడ్జి వల్ల స్థానికంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని భీమిలి నియోజకవర్గం టీడీపి ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు కోరారు. అఖిల పక్షం సమావేశం నిర్వహించి ఆర్డీఓ మరియు స్థానిక తాసిల్దార్ ఎంపీడీవో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు స్థానిక నాయకులు సమావేశమై స్థానిక సమస్యలపై చర్చించి పరిసర ప్రాంతాలను పరిశీలించి చిరు వ్యాపారులు వారి వ్యాపారాలను కొనసాగించుకోవడానికి వీలు పడే విధంగా కుడలిలో స్థల కేటాయింపు జరగాలని రోడ్డు ఇరువైపులా సిమెంట్ కాలువలు ఏర్పాటు చేయాలని సర్వీస్ రోడ్డు వెల్లంకి వరకు కలపాలని రోలింగ్ బస్సు కాంప్లెక్స్ నిర్మాణం పలు డిమాండ్లను అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన కోరాడ రాజాబాబు వారితోపాటు అఖిలపక్ష నాయకులు పాల్గొనడం జరిగింది.

## అసత్య కథనాలు రాస్తున్న సాక్షి దినపత్రికపై చర్యలు తీసుకోండి : మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



నారా లోకేష్ పాదయాత్రతో జగన్ మోహన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతన్నాయి అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు.అంధుకే నారా లోకేష్ పై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో దళితులు, బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకు సజ్జల భార్గవ్ రెడ్డి కుట్ర పన్నారని ఆరోపించారు. సాక్షి దినపత్రిక రాసిన అసత్య కథనాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి పట్టణంలోని స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ నంధు ఆయన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి సజ్జల భార్గవ్ రెడ్డిపై, సాక్షి దినపత్రికపై ఫిర్యాదు చేశారు. వైకాపా స్టిక్కర్ మరియు ఫేక్ న్యూస్ పార్టీ గా మారిందని ఆరోపించారు. వివేక్ రెడ్డిని హత్య చేసింది ఎవరో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. దళితుల మనోభావాలతో జగన్ మోహన్ రెడ్డి ఆటలు ఆడుదామని చూస్తున్నారని అన్నారు.

## చిడివలస,గొల్లలపాలెం గ్రామాల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి', రచ్చబండ కార్యక్రమాలు



కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ ఆధ్వర్యంలో శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలోని కొత్తవలస మండలలోని క్లస్టర్ కోఆర్డినేటర్ 8, యూనిట్ ఇంఛార్జ్ లు 33, 36, బూత్ ఇంఛార్జ్ లు 193, 221, 222 తెలుగుదేశం పార్టీ నాయకులు సమక్షంలో చిడివలస, గొల్లలపాలెం గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి, ఈ కార్య క్రమంలో శృంగవరపుకోట నియోజక వర్గ ఇంచార్జి శ్రీమతి కోళ్ల లలితకుమారి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్, మండల నాయ కులకు అడుగడుగున మహిళలు హారతులి స్తూ ఘన స్వాగతం పలికుతూ నీరాజనం పలికారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఇంటింటా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న పాల్గొని కార్యక్రమములో భాగంగా చిడి వలస, గొల్లల పాలెం గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

## టిడిపి హయాంలో అభివృద్ధి పనులపై సెల్ఫీ చాలెంజ్ చేసిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి




శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలోని కొత్తవలస మండలం, చీడవలస గ్రామం ప్రజల ప్రయోజనాల కోసం మంచినీటి సరఫరా నిమిత్తం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో కోళ్ల లలిత కుమారి 2014 నుండి 2019 వరకు శాసనసభ్యురా లు గా ఉన్న సమయంలో చీడవలస గ్రామం లోని రక్షిత మంచినీటి ట్యాంక్ ను గ్రామ ప్రజల అవసరాలకు, వేసవి కాలంలో త్రాగు నీరు కొరత కారణంగా దాహార్తిని తీర్చడానికి రక్షిత మంచినీటి ట్యాంక్ ను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు 15 లక్షల రూపా యలు వ్యయంతో నిర్మించిన మంచినీటి పైలట్ ప్రాజెక్టు వద్ద శృంగవరపు కోట నియోజకవర్గ ఇంఛార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సెల్ఫీ తీసుకొని ప్రభుత్వానికి అభివృద్ధి పై సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.

## అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం కుంటిపడింది : కోండ్రు



అభివృద్ధి సంక్షేమం లో రాష్ట్ర ప్రభుత్వం కుంటిపడింది: మాజీ మంత్రి కోండ్రు

వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటిపడిందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో విశేష ప్రజాదరణ కలిగి ఇంటి పేరుగా మారిన మార్గదర్శి కి రెండు తెలుగు రాష్ట్రాల్లో 2 లక్షల మందికి పైగా చందాదారులున్న మార్గదర్శి చిట్ఫండ్ కంపెనీపై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైనచర్య అన్నారు. మార్గదర్శి చిట్ఫండ్ కు ఉన్న గౌరవాన్ని దిగజార్చి,దానికున్న ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఏపీ ప్రభుత్వం గత రెండేళ్లుగా విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఉన్నతమైన సంస్థను సామాన్యులకు ఉపయోగపడే మార్గదర్శి పై దాడులు చేస్తేనో రామోజీరావును వేధిస్తేనో, ఇబ్బందులు పెడితేనో లొంగుతారనే భ్రమను వైసీపీ ప్రభుత్వం విడనాడా లన్నారు. మార్గదర్శిపై ఎన్ని కుటిల ప్రయత్నాలు ప్రచారాలు చేస్తున్నా,విష ప్రచారాలు చేసినా ఆ సంస్థను మూసేస్తామని చెబుతున్నా ఒక్కరైనా కార్యాలయం దగ్గరకు వెళ్లి తమ డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. ప్రతీ సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఏది నాలుగేళ్లు పూర్తవుతుందని అని కోండ్రు సీఎం జగన్ మోహన్ రెడ్డి పై మండిపడ్డారు.



గోపాలపురం మండలంలో కరివర్లగూడెం, కొవ్వూరుపాడు గ్రామాలలోని ముస్లిం కుటుంబాలకు సొంత ఖర్చులతో రంజాన్ తోఫా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోపాలపురం ముస్లిం సోదర సోదరీమణులకు మండల నాయకులకు మరియు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఆంధ్రప్రదేశ్ లో ప్రతీ వ్యవస్థను నిర్వీర్యం చేసి, ప్రజా స్వేచ్ఛను హరించి, రాష్ట్రంలో సంక్షేమాన్ని కుంటిపడెలా చేసింది. రాష్ట్రంలో కోటిన్నర కు పైగా నిరుద్యోగ యువతీ యువకులకు సమస్యగా మిగిలింది ఈ వైసిపి.

– గొల్లపల్లి సూర్యారావు, మాజీమంత్రి

## స్టిక్కర్ల ప్రభుత్వం పోవాలి : తోట సీతారామలక్ష్మీ



స్టిక్కర్ల ప్రభుత్వం పోవాలని, పట్టణ టిడిపి నాయకులు ప్రతి ఇంటివద్దకు వెళ్లి వారి సమస్యలను నమోదు చేస్తూ తెలుగుదేశంపార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మీ వివరించారు. భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో భీమవరం పట్టణం 7 వార్డు నెహ్రూనగర్ పుంతవీధిలో ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతాలకు సిమెంట్ రోడ్ల నిర్మాణం విద్యుత్. త్రాగునీటిని అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వందని తెలుగుదేశం అభివృద్ధి చేసిన వాటికి జగన్ తన స్టిక్కర్లను వేసుకొని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఈస్టిక్కర్ల ప్రభుత్వం పోయి తిరిగి చంద్రబాబు ప్రభుత్వం రానున్నదని తెలిపారు. రాష్ట్ర కోశాధి కారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ తనసొంత బాబాయిని హత్య చేసిన నిందితులకు కొమ్ముకాస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే మద్యపానం నిషేధించేస్తానన్న జగన్ నాసిరకం మద్యాన్ని తనసొంత దుకాణాల ద్వారా అమ్మిస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని విమర్శిం చారు.రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ పరిపాలనలో నిత్యవ సరకులు విద్యుత్ ఇంధన ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అత్యధిక ధరలను అరికట్ట లేని జగన్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో గుణపాఠం చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ, క్లస్టర్ ఇంచార్జీలు వార్డు కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్ద మసీదు ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సౌమ్య



రంజాన్ మాసం సందర్భంగా నందిగామ పట్టణంలోని పెద్ద మజీద్ లో సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ కరిముల్లా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు, తెదేపా మైనారిటీ నేతలు మరియు తెదేపా నేతలతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెల రోజులు పాటు ఉపవాస దీక్షలకు ఉపక్రమించి నియమ నిష్ఠలతో ఉంటున్న ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ నెల శుభాకాంక్షలు. రంజాన్ మాసం సమాజంలోని భక్తి,భావం. పవిత్రత, సేవ, సాంప్రదాయం కట్టుబాట్లకి నిదర్శనం అన్నారు.

## జిల్లా టిడిపి కార్యాలయంలో జ్యోతుల నవీన్ పుట్టినరోజు వేడుకలు



కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కాకినాడ సిటీ నాయకులు రూరల్ నాయకులు మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తో కేక్ కట్ చేయించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జ్యోతుల నవీన్ ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరువుకోవాలని అ భగవంతుడు ఆయనకు మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని, ఆయన జీవితంలో ఏదైతే కోరుకుంటున్నారో అవన్నీ ఆయనకి రావాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ అధ్యక్షుడు మళ్లిపూడి వీరు, తుమ్మల రమేష్, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు రామదేవు సీతయ్య దొర, కరప మండల పార్టీ అధ్యక్షుడు దేవు వెంకన్న, జగన్ తదితరులు పాల్గొన్నారు.



పిఠాపురం పట్టణంలో కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు పిఠాపురంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవిరిశెట్టి రాంబాబు ,మాజీ సొసైటీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు . పిఠాపురం నియోజకవర్గం తెలుగు రైతు ఉపాధ్యక్షులుమాదేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేరూర్రు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న అయితా బత్తుల ఆనందరావు



అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం అమలాపురం రూరల్ మండలం పేరూర్రు గ్రామంలో గ్రామకమిటీ అధ్యక్షులు మంధా ఫణి కుమార్ ఆధ్వర్యం లో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు.రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు. అనంతరం ఆనందరావు రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన చాలా అస్తవ్యస్తంగా ఉందని. రాష్ట్రంలో జగన్ పాలన వచ్చినప్పటి నుండి దళితు లపై దామనకాండ జరుగుతూనే ఉందని,దళితులని చంపి వైసిపి నాయకు లు డోర్ డెలివరీ చేస్తున్నారని, మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ అయిన సుధాకర్ ని పిచ్చోడిని చేసి చంపేశారని, నారా లోకేష్ దళితులను కించ పరిచ్చాడని లేనిపోని ఫేక్ వీడియోలు తయారు చేసి ఫేక్ ప్రచారం చేస్తు న్నారని. లేనిపోని నిందలు వేస్తున్నారని ప్రజలందరూ జరుగుతున్న దౌర్జ న్యాలను అర్థం చేసుకుని రాబోయే రోజులలో విజ్ఞతతో ఓటు వేయాలని సందర్భంగా తెలిపారు.

## పాడేరు నియోజకవర్గంలో టిడిపిలోకి చేరిన 110 కుటుంబాలు



పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొని వైసిపి, బిజెపికి చెందిన 110 కుటుంబాలు టిడిపిలో చేరారు. వారిని పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. పాడేరు నియోజకవర్గం జి మాడుగుల మండలం జి ఎం కొత్తూరు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం పార్టీ మండల అధ్యక్షుడు వంతల కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సోమెలి చిట్టిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మత్స్యరాస వరహాల రాజు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గంలో టిడిపి సభ్యులతో సత్యానందరావు ఆత్మీయ సమావేశం



కొత్తపేట నియోజకవర్గ ఐ టిడిపి సభ్యులతో రాష్ట్ర టీడీపీ ఉపాధ్య క్షులు, ఇంఛార్జ్ బండారు సత్యా నందరావు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశా రు.ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ సోషల్ మీడియాలో గాని పార్టీ సభ్యత్వాల్లో కృషి చేస్తునందుకు అభినందనలు తెలిపారు. పార్టీ విజయం సాధించి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయడానికి సోషల్ మీడియా పరంగా మరింత కృషి చేయాలని సూచించారు. సభ్యత్వం నమోదులో మెరుగైన పనితనం చూపించిన వారికి సత్యానందరావు బహుమతులను అందజేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



మూడున్నరేళ్ల పాలనలో విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నీరుగారుస్తూ, ప్రజల నుంచి పన్నుల భారం మోపుతూ రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేస్తున్నారు.

– ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి

# జగన్ పాలన, రాష్ట్ర ప్రజల పాలిట ఖర్మ: ప్రత్తిపాటి



చిలకలూరిపేట పట్టణంలోని గణపవరం గ్రామంలో 3వ వార్డు యందు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మరియు 7వ క్లస్టర్ గంగా శ్రీనివాసరావు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని" నిర్వహించడం జరిగింది. ముందుగా గ్రామంలో ఉన్నటువంటి అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి, 3వ వార్డు యందు రాజీవ్ గాంధీ కాలనీ మీదుగా ప్రతి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాల గురించి, ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గాంధీ కాలనీలో ప్రతి ఇంటికి పర్యటించి వారి సమస్యలను తెలుసుకొని ఆ తర్వాత జెండా చెట్టు వద్ద "ఇదేమి ఖర్మ కార్యక్రమంలో" భాగంగా "రచ్చబండ కార్యక్రమంలో" పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అధికార వైసీపీ ప్రజా వ్యతిరేక పాలన గురించి ప్రతి ఒక్కరికి తెలియజేసేలా విస్తృత ప్రచారం నిర్వహించారు.ఇంతటి అసమర్ధ పాలన అందిస్తాడని అవగాహన లేక పొరపాటుగా, గత ఎన్నికలలో వైసీపీ కి ఓట్లు వేశామని అటువంటి తప్పు మరోమారు చేయబోమని పలువురు ప్రత్తిపాటి వద్ద ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి గారు మాట్లాడుతూ, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వచ్చిన అపూర్వ స్పందనే జగన్ ప్రభుత్వంపై ప్రజలకు ఎంతటి వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు.

## పొన్నూరు మున్సిపాలిటీ వద్ద తెలుగుదేశం పార్టీ ధర్నా





సామాజిక పెన్షన్ల తొలగింపుపై ఆందోళన. ఆందోళనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్. కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు. మున్సిపల్ కార్యాలయం గేటు వద్ద కింద కూర్చొని నిరసన . ఆందోళన అనంతరం నరేంద్రను లోపలకు అనుమతించిన పోలీసులు. పోలీసుల తీరుపై తీవ్రస్థాయిల ఆగ్రహం వ్యక్తం చేసిన నరేంద్ర



విజయవాడ జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ సభ్యులు నిరాహారదీక్ష కార్యక్రమం.



టిడిపి హయాంలో ఏర్పాటైన ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ను చూపుతున్న మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్




ప్రత్తిపాడు నియోజకవర్గం కో ఆర్డనేటర్ మరియు మాజీ మంత్రి డాక్టర్ మాకినేని పెద రత్తయ్య ఆదేశాల అనుసారం ప్రత్తిపాడు నియోజకవర్గం, వట్టిచెరుకూరు మండలం,పుల్లడిగుంట గ్రామంలో మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మన్నవ పూర్ణచంద్రరావు గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా నియోజకవర్గం కో ఆర్డనేటర్ మరియు మాజీ మంత్రివర్యులు డాక్టర్ మాకినేని పెద రత్తయ్య గారు పాల్గొన్నారు.



ఇసుక తవ్వకాల వల్ల ఏర్పడిన నీటి గుంతలో పడి మరణించిన ఇద్దరు చిన్నారులు షేక్ షాహిద్ షేక్ షాకీర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమా. టోకెన్ల దొంగలు చెరుకో ఐదు లక్షలు ఇచ్చి కళ్ళు మూసే ద్దామనుకున్నారు. ఐదు లక్షలు ఎవరి జోబులో నుంచి ఇచ్చారు ? ప్రభుత్వ తాసిల్దార్ వచ్చి ఇచ్చాడా? ప్రభుత్వం ముందుకు వచ్చి అన్యాయం జరిగిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి . ఏమిస్తారో ఏమి న్యాయం చేస్తారో ప్రకటించాలి ? ఐదు లక్షలతో సరిపెట్టడానికి పోలీసు వారి పాత్ర వాళ్ళు పోషించారు! పార్టీలకు అతీతంగా ముస్లిం సర్పంచ్ న్యాయం కోసం ధర్నా చేస్తే వారిని పట్టుకుని కొట్టారని దేవినేని ఉమ ప్రశ్నించారు.



దళితుల పట్ల నారాలోకేష్ వ్యాఖ్యలను వక్రీకరించిన సాక్షి యాజమాన్యం వైఖరి నిరసిస్తూ సాక్షి పత్రికను మూసివేయాలని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వాసం మునయ్య, విశ్రం డానియేలు, యర్రా రామారావు, నాయకుల కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.



జగ్గయ్యపేట మండలం రావిరాల గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

చైతన్యరథం

https://www.telugudesam.org/

జీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ, బడుగు, బలహీనవర్గాల జీవన ప్రమాణాలు పెంపు కోసం అనుక్షణం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతపై డోర్ టు డోర్ సర్వే చేస్తున్న టీడిపి.

– సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి



# టిడిపి బడుగు,బలహీనవర్గాల పార్టీ

## నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్



నెల్లూరు జిల్లా ముదిరాజ్ సాధికార సమితి జిల్లా సభ్యులుగా నియమింపబడ్డ చిట్టేటి సురేంద్ర బాబు సోమవారం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్‌ను నగరంలోని హరనాథపురంలో గల వారి నివాసంలో కలిసి ఆయనను శాలువా, గజ మాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భం గా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనవర్గాల పార్టీ అని, బిసి ల అభ్యున్నతి కోసం 50 కి పైగా సాధికార సమితీలు వేశామని తెలిపారు. బీసీ సామాజిక వర్గంలో అనేకం చేతి వృత్తులపై ఆధారపడిన కులాలని, అన్ని కులాల వారిని పైకి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఆయా సామాజిక వర్గాల నేతలకు వారిని పైకి తీసుకువచ్చే బాధ్యతను అప్ప చెబుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా చిట్టేటి సురేంద్ర బాబును ముదిరాజ్ సాధికార సమితి జిల్లా సభ్యులుగా నియమించామని. సురేంద్ర మంచి వ్యక్తి అని సామాజిక సేవ చేయాలన్న ఆలోచన కలిగినవారని, కందుకూరు ఘటనలో తన వంతు ఆర్థిక సాయం చేశారని అన్నారు. సామాజిక సేవ చేయడానికి ఊరు, కులం, మతం అడ్డంకులు కాదని మంచి మనసు ఉంటే ఎక్కడైనా సేవ చేయగలమని, కష్టపడి సమాజం కోసం పనిచేసే వారిని తెలుగుదేశం పార్టీ ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది అని అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పీ ఎల్ రావు, రాజా నాయుడు, పెంచల్ నాయుడు, మునాఫ్, ఇమ్రాన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలంటూ ఆర్డీవోకి వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు



ఆత్మకూరు మున్సిపాలిటీలోని టిడ్కో భవనాల నందు నివాసముంటున్న ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నందున వారి సమస్యలను పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు,మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్ భాషా, మహిళా నాయకురాలు వడ్లమూడి వజ్రమ్మ మరియు స్థానిక ప్రజలు ఆత్మకూరు ఆర్డీవోని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో కేంద్ర సహకారంతో నాడు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆత్మకూరు మున్సిపాలిటీ నందు మొదటి విడతగా 1028 గృహాలను మంజూరు చేసి నిర్మించడం జరిగింది. ఈ గృహాల నిర్మాణానికి నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ముప్పవరపు వెంకయ్య నాయుడు, నాటి రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నాటి టిడిపి ఇంచార్జ్ గూటూరు మురళీకన్నబాబు ప్రత్యేక కృషితో నెల్లూరు జిల్లాలో మొదట టిడ్కో భవనాలు ఆత్మకూరు మున్సిపాలిటీ నందు పూర్తి చేశారు. నేటి ప్రభుత్వం టిట్కో భవనాల నందు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకుండా కేవలం రంగులు మార్చుకొని స్థానిక సమస్యలు గాలికి వదిలేయడంతో ఈ ప్రాంతంలో ప్రజలు పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ మీరా మొహిద్దీన్, సుల్తాన్, మహిళా నాయకురాలు కోటేశ్వరి, దళిత నాయకులు వెంకటేష్, షేక్ యాసిన్ బాషా,కోసూరు చెన్నయ్య,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి అండగా ఉంటా : కోటంరెడ్డి హామీ



అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన రమేష్ కుటుంబాన్ని, టిడిపి సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. పార్టీ తరపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం వాలా బాబు కి ఉద్యోగం లేకపోవడంతో ఫ్యామిలీ ఇబ్బంది పడుతున్నట్లు కోటంరెడ్డి దృష్టికి రాగా మంచి సంస్థ లో జాబ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.దీంతో వారి కుటుంబం కోటంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది.

# అందరికీ ఆరోగ్యం అదే నారాయణ ధ్యేయం



కలువాయి మండల కేంద్రములో, తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణం నందు, నారాయణ హాస్పిటల్ వారి ఆధ్వర్యములో పేదల కోసం ఎముకలు, కీళ్ళు, కంటి వైద్య నిపుణుల చేత ఉచిత వైద్య సలహా శిభిరంను ఏర్పాటు చేసి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జీ కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కార్యదర్శి, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ అనుబంధ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, మండల అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, అన్ని గ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సోమిరెడ్డి



సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి, పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేమి కర్మ రాష్ట్రానికి సర్వేపల్లి నియోజకవర్గం టీపి .గుడూరు మండలం, విలుకానిపల్లి గ్రామ పంచాయితి లో ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు క్లస్టర్ ఇంచార్జ్ మద్దిన గోపాల్ నాయుడు , యూనిట్ ఇంచార్జ్ చుక్కపల్లి మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఇంటి వద్ద ఓటర్ల అభిప్రాయాలు సేకరించి, పార్టీ ఆదేశాల మేరకు ఫోన్ నెంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వడం జరిగింది. పై కార్యక్రమంలో, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, శివయ్య నాయుడు, సొర కత్తి శ్రీనివాసులు, గద్దె శ్రీహరి కార్యకర్తలు పాల్గొన్నారు.



రంజాన్ మాసం సందర్భంగా కొరుటూరు గ్రామంలో మండలపార్టీ అధ్యక్షుడు రావెళ్ల వీరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో పాల్గొన్న కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి.



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగముగా గూడూరు 2వ పట్టణం నందు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారికి తెలియపరుస్తూ ప్రభుత్వం పై వారి నుండి అభిప్రాయం సేకరణలు తీసుకుని,26వ వార్డు నందు రచ్చబండ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/



"వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీతో రైతులకు బిందు తుంపర్ సేద్యం పరికరాలు ఏ ఒక్కరికి అందించిన పాపాన పోలేదు. ఉచిత హామీలతో కాలం గడిపేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి.

- మాదినేని ఉమామహేశ్వర నాయుడు, కళ్యాణదుర్గం టీడీపీ ఇంచార్జ్

## రైతు సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీ ప్రభుత్వం

### యువగళం పాదయాత్రతో వైసిపికి ఓటమి భయం పట్టుకుంది: ఉమామహేశ్వర నాయుడు



రైతు ప్రభుత్వమని గొప్పగా చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం ఆ రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు తెలిపారు.16-04-2023 న అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, కుందుర్పి మండల కేంద్రంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా కుందిర్పి గ్రామ ప్రజలు ఉమామహేశ్వర నాయుడు కు పెద్ద ఎత్తున గజ మాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన రచ్చకట్ట వద్ద ఉమా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీతో రైతులకు బిందు తుంపర్ సేద్యం పరికరాలు ఏ ఒక్కరికి అందించిన పాపాన పోలేదన్నారు. అన్నదాత కష్టాలు పెడచెవిన పెడుతూ ఉచిత హామీలతో కాలం గడిపేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. యువగళం పాదయాత్రతో వైసీపీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఉమ్మడి జిల్లాలో యువగళం పాదయాత్రకు ప్రజలు ప్రవాహంలా కదిలి వచ్చి నారా లోకేష్ కు ప్రజలు బ్రహ్మారథం పట్టారన్నారు ఆ ప్రజా ప్రవాహాన్ని చూసి వైసిపికి కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలతో పాటు నిరుద్యోగులు కూడా ఉపాధి అవకాశాలు ఉంటూ అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వన్ని చీదరించుకునే స్థాయికి దిగజారిపోయిందని విమర్శలు గుప్పించారు.

## లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరించారని సాక్షి పత్రిక పై పోలీసులకు ఫిర్యాదు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ కథనాన్ని ప్రచురించిన సాక్షి దినపత్రిక పై తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 13న నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం లో జరిగిన యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ దళితులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దళితులకు వైసీపీ పీకిందేమి లేదు అన్నటువంటి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ దళితులు పీకిందేమీ లేదు అన్నట్లుగా కథనాన్ని ప్రచురించారు. దీన్ని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ పలమనేరు నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఆ పత్రికపై నాయకులు పలమనేరు ఎస్ఐ సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేశారు.

## శ్రీకాళహస్తి 23వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలోని 23వ వార్డు నందు శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ మరియు వార్డు ఇన్చార్జి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దుర్గాప్రసాద్, వినయ్, వజ్రం కిషోర్ మరియు బిజె ప్రసాద్ ఆధ్వర్యంలోచ ఇదేమి కర్మ మన రాష్ట్రానికిచ కార్యక్రమం నిర్వహించవడం జరిగినది ఈ సందర్భంగా విజయకుమార్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిత్యవసర వస్తువులు, కరెంట్ బిల్లులు, ఇసుక, ఇంటి పన్నులు ,ఎలా ఉన్నాయి ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువులు, కరెంట్ బిల్లులు ,ఇసుక ,ఇంటి పనులు, మహిళల భద్రత, మూడు రాజధానులు కావాలా ఒక్క రాజధాని కావాలా మొదలగు విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగినది ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని విధాలుగా నష్టపోయామని ఆఖరికి అర్హత ఉన్న పెన్షన్లు , రేషన్ కార్డులు కూడా తీసివేశాడని రోడ్ల అధ్వానంగా ఉన్నాయని వాపోయారు ఈ కార్యక్రమంలో కంత రమేష్, చెంచయ్య నాయుడు, దశరథ్ అచారి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో 80 కుటుంబాలకు టీడీపీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



జీడీ నెల్లూరు నియోజకవర్గ సమావేశంలో పాల్గొన్న కో ఆర్డినేటర్ చిట్టిబాబు, పరిశీలకులు మబ్బు దేవనారాయన రెడ్డి



కనేకల్ మండల బ్రహ్మసముద్రం లో రచ్చబండ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల ప్రజల నేత మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు, మండల నాయకులు, వార్డు కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం చిన్న జొన్న వరం. వాసుదేవపురం గ్రామంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా. జి. వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న బాబు షరీఫ్, బాలసుబ్బన్న .



తిరుపతి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి సుగుణమ్మ అదేశాల మేరకు 17వార్డ్ క్లస్టర్ ఇంచార్జి జి. జీ. కృష్ణా యాదవ్ నిర్ణయాల ప్రకారం 17వార్డ్ 160బూత్ కన్వీనర్ పి. హేమ.ఇంటికి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ఇదేమి కర్మ అప్లికేషన్ నమోదు చేయించింది.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి వైసీపీ గ్యాంగ్ దళితుల భూములు కబ్జా చేసింది నిజం. ఆక్రమించింది మేము కాదు అని గట్టిగా అరిచినంత మాత్రాన నిజం అబద్ధం అయిపోదు ఎమ్మెల్యేగారు.

– నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి






తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును కలిసి గుడివాడ నియోజకవర్గం, నందివాడ మండలంలో గ్రామస్థాయి పార్టీ పరిస్థితులు, కార్యకర్తల ఐక్యత గురించి విస్తృతముగా వివరించిన ఆరెకపూడి రామశాస్త్రులు.

# సాక్షి పత్రిక పై పోలీసులకు ఫిర్యాదు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ కథనాన్ని ప్రచురించిన సాక్షి దినపత్రికపై తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 13న నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ దళితులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దళితులకు వైసీపీ చేసిందేమిలేదు అన్నటువంటి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ దళితులు చేసిందేమిలేదు అన్నట్లుగా కథనాన్ని ప్రచురించారు. దీన్ని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ పలమనేరు నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఆ పత్రికపై నాయకులు పలమనేరు ఎస్ఐ సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేశారు. దళితులలో అసహనాన్ని రేకెత్తించి వారిని తెలుగుదేశం పార్టీకి దూరం చేయాలనే ఆ పత్రిక వక్రీకరణకు పాల్పడిందని, తప్పుడు కథనాలు వక్రీకరణ భాషే ఆ పేపర్ నైజం అని నాయకులు విమర్శించారు. లోకేష్ యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి వాటికి పాల్పడుతున్నారని. తెలుగుదేశం ప్రభుత్వంలో తప్ప దళితులకు వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదని, దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలు తప్ప వారి అభివృద్ధికి ఏమి చేశారో చెప్పాలని వారు నిలదీశారు. వక్రీకరించి రాసిన సాక్షి దినపత్రిక పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గ్యాస్ నాగరాజు, నాయకులు గిరిబాబు, ఖాజా, చిన్ని, శ్రీధర్, రవి, సుధాకర్, శ్రీనివాసులు, లోకేష్, సాధిక్ తదితరులు ఉన్నారు.

## నేడు కడపకు చంద్రబాబు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం కడపకు రానున్నారు. ఉదయం నగరంలోని బిల్టప్ దగ్గర గల పుత్తా ఎస్టేట్‌లో ఏర్పాటుచేసిన సభాస్థలిలో జరగనున్న టిడిపి జోన్ 5 సమావేశంలో ఆయన పాల్గొంటారు. సమావేశం అనంతరం కడప పెద్ద దర్గాను సందర్శించి, అక్కడ టిడిపి నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుండి రాత్రి బద్వేలుకు చేరుకుని అక్కడే బస చేస్తారు.

## నీటి సమస్యను పరిష్కరించుటలో అధికారులు విఫలం



అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో గత పది రోజులకు పైగా నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాడంపై మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్‌కు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు నాయకులు ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందించారు. తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మిగనూరులో యువగళం రూట్ మ్యాప్ ను పరిశీలన

టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర ఇటీవలే ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించిన తరుణంలో ఎమ్మిగనూరులో జరుగు యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం యువగళం రూట్ మ్యాప్ కమిటీ సభ్యులు ఇక్బాల్ , సుబోధ్ గార్లతో కలిసి సోమవారం రూట్ మ్యాప్‌ను ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం



2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే వనమడ కొండబాబు, టీడీపీ నాయకులు వైవి దాసు పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వనవాడి కొండబాబు, తెలుగుదేశం నాయకులు వై. వి దాసు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ కేకలు కట్ చేసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన్ మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీగా గెలిచి ప్రజల సమస్యలు పరిశీలించడంలో కీలకపాత్ర వహించాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు సీతయ్యదొర, వీరు, తుమ్మల రమేష్ , ఒమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో "ఇదేమి కర్మ మన రాష్ట్రానికి"



శ్రీకాళహస్తి పట్టణంలో 23వ వార్డులో సోమవారం రోజున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆదేశం మేరకు 23వ వార్డులో మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్ "ఇదేమి కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రభుత్వం వస్తే అన్ని ధరలు అదుపులో ఉంటాయని తెలుగుదేశం నాయకులు ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా జగన్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వినయ్, రమేష్, దసరాచారి, ఉష ,భాస్కర్, ఉమేష్, కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

## వైసిపికి అనుకూలమైన వారికే పెన్షన్లు : ధూళిపాళ్ల



గుంటూరు జిల్లా పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మున్సిపాలిటీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం అర్హత ఉన్న వందలాది పెన్షన్లు తొలగించారు. కమిషనర్ సెలవుపై వెళ్లి పోలీసులతో ఫిర్యాదులు ఇచ్చేవారిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. పేదవారు పెన్షన్ల కొరకు చెప్పులు అరిగేలా తిరుగుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోవట్లేదన్నారు. పోలీసులు అత్యుత్సాహం చూపిస్తూ లబ్ధిదారులపై లాఠీ ఛార్జ్ చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. పట్టణంలో 500 నుండి 700 వరకు పెన్షన్లు తొలగించారని, వార్డుల్లో వైసీపీ నాయకులు తమకు అనుకూలమైన వారికి పెన్షన్‌లు ఉంచి మిగిలిన వారికి తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ తరపున బాధితుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. వారికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## జగన్ ఆర్థిక దాహం తీరనిది

ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎక్కువగా భాగస్వామ్యానికి నమూనాగా, పరిపాలన వికేంద్రీకరణకు ఆనవాలుగా, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు చేరువగా ఉండే ప్రజాప్రతినిధి వ్యవస్థకు చిరునామా గ్రామపంచాయతీలు. ప్రభుత్వాల నిర్వాకంతో దశాబ్దాలుగా నిర్వీర్యం కాగా జగన్మోహన్ రెడ్డి పాలన కాలంలో అవి నిర్జీవస్థితికి చేరుకున్నాయనడంలో సందేహం లేదు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు దమ్మిడీ ఆదాయం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎటువంటి నిధులు ఇవ్వడం లేదు. పైగా కేంద్రం ఇచ్చే నిధులను పలు ఆంక్షలతో నిలువు దోపిడి చేసిన తీరుకు విసిగి వేసారిరి సర్పంచులు రాజకీయాల్లో అతీతంగా ఆందోళన బాట చేపట్టడంలో ఎటువంటి తప్పు కనిపించడం లేదు. విచిత్రం ఏమంటే ఇప్పుడున్న సర్పంచ్ లలో 90 శాతం పాలకపక్షం వైసిపి వారు కావడం గమనించదగ్గ విషయం. అయినా వారికి కూడా ఎటువంటి మినహాయింపు లేకుండా వారి బిల్లులను కూడా ఆపి, పాలనాపరంగా అనేక రకాల అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థానంలో నేడు జగన్ స్వరాజ్యం నడుస్తుందటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రజలే ఎన్నుకున్న గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులకు సమాంతరంగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది నియమించి, తమ పార్టీ కార్యకర్తలను గ్రామ సారధు లుగా, సచివాలయం కన్వీనర్లు గాని నియమించి గ్రామ పాలన, సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ నిర్వహించేందుకు అనధికారిక, రాజ్యాంగేతర వ్యవస్థలను జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం దురదృష్టకరం. ఇదే విధంగా కేంద్ర ప్రభుత్వం కూడా సమాంతర పాలనకు తెర తీస్తే రాష్ట్రప్రభుత్వం అంగీకరిస్తుందా. సర్పంచ్ లు సంఘాలుగా ఏర్పడి ఈ ప్రాంత ప్రభుత్వంతో తాడో, పేడో తేల్చుకునేందుకు ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు. టీడీపి హయంలో జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసినా స్థానిక ఉండే సర్పంచ్ అధ్యక్షుడుగా ఉండేవారు. ప్రభుత్వంలో పంచాయతీ ఒకటి ఉన్నదని, దానికి సారథిగా ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్ ఒకళ్ళు ఉన్నారన్న ఊ సే ప్రస్తుతం లేదు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్న దేశి ప్రభుత్వానికి లేదు. పంచాయతీ ఖాతాలోని ఖాతాల్లోని సుమారు రూ.6,000 కోట్ల రూపాయలు సాధారణ నిధులతోపాటు కేంద్రం, ఆర్థిక సంఘం ఇచ్చే నిధులు ప్రభుత్వం నేరుగా తన ఖాతాలకు మార్చుకొని పంచాయితీలను నిలువు దోపిడీ చేసి సైబర్ సైబర్ నేరానికి పాల్పడిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతోంది. దాదాపు రాష్ట్రంలో సర్పంచ్లకు ఇన్ని కోట్లకు పైగా బకాయిలు ఉన్న ప్రభుత్వం గా వైసీపీ చరిత్రలో నిలిచిపోతుంది. పంచాయితీ ఆర్థిక వనరులైన సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సి ఎఫ్ ఎం ఎస్ ) అనే ఆర్థిక లావాదేవీల విధానాన్ని చీఫ్ మినిస్టర్ ఫైనాన్షియల్ సిస్టం) మార్చి పంచాయతీల ఆర్థిక వనరులను రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం వచ్చిన రీతి లో వాడుకుంటున్న విధానం దుర్మార్గమని చెప్పక తప్పదు. ఆర్టికల్ జి 240 ప్రకారం స్థానిక సంస్థలకు 29 అధికారాలు కట్టబెట్టారు.కానీ గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలే వాటిని అమలు చేస్తున్నారు. పాము ఆకలి సమయంలో తన పిల్లల్ని తానే తిన్నట్టుగా జగన్ ప్రభుత్వం ఆర్థిక, అధికార దాహంతో పంచాయతీ నిధులను మింగేస్తూ పాములా వ్యవహరిస్తోంది. ప్రస్తుత సర్పంచ్ లు తమ స్థాయిలో అర్హులైన వారికి ఒకరి కూడా పెన్షన్ మంజూరు చేయించుకోలేకపోయారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# లాభాల బాటలోనే స్టాక్ మార్కెట్‌లు

టిసిఎస్ నాలుగో త్రైమాసిక లాభాల కంటే స్టాక్ అమ్మకాల జోరు తక్కువగా ఉండటం, అప్రమత్తమైన దూరదృష్టి, బిఎఫ్ ఎస్సై సెగ్మెంట్లో అస్థిరత, విదేశీ మదుపరులు షేర్లు కొంటారని ఆశావహ అంచనాలు, ఆర్బీఐ తన వడ్డీ రేట్లు పెంపుదలకు కొంత విరామం ఇస్తుందన్న విశ్లేషణలు, సూక్ష్మ ఆర్థిక డేటా పుంజు, ప్రపంచవ్యాప్త మార్కెట్లలో సానుకూల ధోరణితో వరుసగా మూడో వారంలో కూడా షేర్ మార్కెట్లో లాభాల దిశగా పయనించాయి. సెన్సెక్స్ 595 పాయింట్లు పెరిగి 60,431 కి చేరింది. నిఫ్టీ అయితే 229 పాయింట్లు పెరిగి 17,828'వద్ద ముగిసింది. విస్తృత పరిధి గల మార్కెట్లలో షేర్లు కొనుగోలులో ర రిటైల్ మదుపరులు తిరిగే ఆసక్తి చూపించటం శుభకరమైన పరిణామంగా చెప్పాలి. బెంచ్ మార్క్ సూచీలలో తిరిగి సామర్థ్యం పెంచుకునే వాతావరణం కనిపించడంతో స్మాల్ క్యాప్స్ సూచీలు 100 పాయింట్లు, మిడ్ క్యాప్ సూచీలు పెరిగాయి. అంటే ఒకటి పాయింట్ 1.75, 1. 5% వరుసగా పెరిగాయని చెప్పాలి. గడిచిన వారంలో 44 సుచీలు రెండింతల లాభాలు అర్జించాయి. స్టాక్ మార్కెట్లలో విదేశీ మదుపరుల కొనుగోళ్లు కొనసాగాయి. విదేశీ మదపరులు వరుసగా మూడో వారంలో కూడా 3,355.16 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. ఈ నెలలోని అన్ని సెక్షన్స్ లో విదేశీ మధుపరులు పెట్టుబడులు తరలిరావడం కొనసాగుతూనే ఉంది. 2022 నవంబర్ తో పోల్చుకుంటే 5 వేల కోట్లకు మంచి కొనుగోలు చేయటం విశేషంగా చెప్పుకోవాలి. రానున్న సెషన్స్ లో కూడా విదేశీ పెట్టుబడులు ఇదేవిధంగా తరలివస్తే ర్యాలీ కొనసాగుతుందని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు. వరుసగా నాలుగో వారంలో కూడా రూపాయి పరిస్థితి ఆశ జనకంగా ఉంది. అమెరికన్ డాలర్ తో పోల్చుకుంటే 81.81 వద్ద నిలకడగా ఉంది. హెూల్ సేల్ ధరల సూచీ.రిజర్వ్ బ్యాంక్ మానిటరి పాలసీ మినిట్స్ విడుదలపై మార్చి నెల ద్రవ్యోల్బణం ఆధారపడి ఉంటుంది. 2022 మే నెల నుంచి చూసుకుంటే ఆర్.బి.ఐ వడ్డీ రేట్లలో పెంపు లేకపోవడం రేపోరేట్లు మారకపోవడం గమనార్హ్యం. రానున్న కాలంలో షేర్ మార్కెట్లో పయనం సూక్ష్మ ఆర్థిక డాటా, 4వ త్రైమాసిక ఫలితాలు, అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు, ప్రపంచవ్యాప్తంగా సంభవించే పరిణామాలపై ఆధారపడి ఉంటుంది. కొనసాగుతున్న మార్కెట్ల విజయ యాత్ర మార్కెట్లో మద్దతు స్థాయి 17500 జి17600 వద్ద ఉన్నాయి. ఈ స్థాయి 18,000 దాటడానికి కొన్ని అవరోధాలు ఉన్నాయి. మార్కెట్ దిగ్గజాలైన ఇన్ఫోసిస్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకుల ఫలితాలు పై ఇదంతా ఆధారపడి ఉంటుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్ సీ ఎల్ టెక్, ఐసిఐసిఐ బ్యాంక్ వంటి దిగ్గజం కంపెనీల త్రైమాసిక ఫలితాలు విడుదల అయ్యే అవకాశాలు ఉన్న దృష్ట్యా స్టాక్ మార్కెట్లో మధుపరులు బిజీబిజీగా ఉంటారు. ఈ పరిస్థితులను బట్టి చూస్తే మధుపరుల ధృడ నిర్ణయాలు తాము అనుకున్న దానికంటే ద శక్తిమంతంగా ఉండాలి. మదుపరులు తాము తీసుకున్న దృఢ నిర్ణయాలను కాదని ఎలా ముందుకు వెళ్తారు అన్నది ముఖ్యంగా చెప్పుకోవాలి. షేర్ మార్కెట్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ వచ్చినప్పుడల్లా సురక్షితంగా ఎలా ప్రయాణించాలో సంకేతాలు మధుపరు లకు దొరుకుతూనే ఉంటాయి. వీటిని బ్యారేజీ వేసుకున్నప్పుడే వ్యాపారంలో ఫలాలు దక్కుతాయి.



చెరుకూరి కుటుంబరావు

# వీడుతున్న "వివేకా హత్య" కేసులోని చిక్కుముడి

నిజాలను చెరిపివేసి అబద్ధాలను వండివారిస్తూ ఎదురుదాడి చేయడం ఎడుగూరి సందింటి వారి కుటుంబానికి, సాక్షి మీడియాకు వెన్నతో పెట్టిన విద్యలా మారిపోయింది. బతుకంతా బుకాయింపు... రక్త చరిత్రకు నాలుగేళ్లు నిండినా.. ఇంకా ఇతరలపై నిరాధార నిందారోపణలు చేస్తూ పబ్బం గడపుకోవాలని చూస్తూనే ఉన్నారు. ఈ నాలుగు సంవత్సరాల్లో వివేకా హత్యపై ఎన్నో కథలు చెప్పారు. మార్చి 15, 2019న వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని తొలుత విజయసాయిరెడ్డి ప్రకటించారు. కాదు... కాదు.. అది గొడ్డలిపోటే.. చంద్రబాబే హత్య చేశారని, ఇది నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేశారు. తాజాగా సునీల్ యాదవ్ తల్లి పట్ల అసభ్యంగా ప్రవర్తించారనే కక్షతో చంపినట్లుగా తెలంగాణ హైకోర్టులో వైఎస్ భాస్కర్ రెడ్డి అఫిడవిట్ దాఖలు చేశారు. దీనికి ముందు ఆయన కొడుకు అవినాష్ రెడ్డి... కూతురు సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి కలిపి చంపారు.. వివేకాకు, ముస్లీం మహిళకు పుట్టిన సంతానానికి ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని... దస్తగిరితో హత్య చేయించినట్లుగా తెలంగాణ హైకోర్టులో అభియోగాలు మోపారు. ఇలా సినిమాను తలపించేలా అనేక ట్విస్టులపై ట్విస్టులు ఇచ్చారు. అయితే అబద్ధాలు, నిందారోపణలు ఎక్కవకాలం మనుగడ సాధించలేవని... ఏదో ఒకనాటికి నిజాలు బయటకు వస్తాయనే విషయాన్ని మరిచి వ్యవహరిస్తున్న తాడేపల్లి పెద్దలకు తాజాగా సంఘటనలు మింగుడు పడటం లేదు. గత ఆదివారం వై.ఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి వై.ఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం... ఈ కేసులో కడప ఎంపీ వై.ఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ నిందితుడిగా చేర్చడంతో అసలు దోషులు ఎవరెన్నది ప్రజలకు పూర్తి క్లారిటీ వచ్చేసింది. ఆంధ్రా పోలీసులపై మాకు నమ్మకం లేదు.. సీబీఐతో దర్యాప్తు జరిపించాలి. అధికారంలోకి రాగానే సీబీఐ విచారణ అవసరం లేదు, రాష్ట్ర పోలీసులే విచారణ చేస్తారని చెప్పి కేసుని మూసివేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ హత్య కేసును తప్పుదారి పట్టించేందుకు ఆడిన నాటకాలు, చెబుతున్న అబద్ధాలు అత్యంత హేయంగా ఉన్నాయి. ప్రజలను చాలా తక్కువగా అంచనా వేస్తూ, అమాయకులుగా భావిస్తూ ఇష్టానుసారంగా కథలు అల్లడం వారికే చెల్లింది. వివేకా హత్య కేసులో జగన్నాటకాలు బట్టబయలవుతున్నాయి. సీబీఐ, సిట్, హైకోర్టు, సుప్రీంకోర్టు, సునీత, షర్మిల, ప్రజల చూపులన్నీ జగన్ వైపే చూస్తున్నాయి. అయినా ఇంతవరకు ముఖ్యమంత్రి నోరు విప్పకపోవడం, సమాధానం చెప్పకపోవడం దేనికి సంకేతం? నిజం నిలకడ మీద తెలుస్తుందనే నానుడి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో రుజువు కాబోతోంది. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరగడంతో గూగుల్ టేక్ అవుట్ ద్వారా సూత్రధారుల ముసుగును సీబీఐ తొలిగించింది.



మన్నవ సుబ్బారావు
గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

బాబాయి హంతకులు జైలుకు వెళ్లాలి. ముఖ్యమంత్రి నీకు బాధ్యత లేదా నాలుగేళ్లు దొంగలను ఎందుకు కాపాడావు . నిన్న భాస్కర్ రెడ్డిని తీసుకొచ్చారు..! ఇవాళ అవినాష్ రెడ్డి .!! అసలు దొంగలు ఎవరు..? - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



# ప్రజా గళాన్ని ఈనాడు ద్వారా వినిపిస్తున్నందుకే మార్గదర్శిపై కుట్రలు: యనమల



నిష్పక్షపాత పాత్రికేయ విలువలతో పనిచేస్తున్న ఈనాడు గొంతునొక్కేందుకే వైసిపి ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రజా గళాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం తన ఆధీనంలో ఉన్న అన్ని రకాల యంత్రాంగాలను దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు. ఏపీ సిఐడీ ఢిల్లీకి వెళ్లి ప్రెస్ మీట్లు పెడుతున్న తీరును చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. మార్గదర్శిపై లేనిపోని తప్పుడు ఆరోపణల చేస్తూ ప్రతీకార చర్యలకు పూనుకోవడం దుర్మార్గమని. చిట్ ఫండ్ యజమాని తన కమీషన్‌ను పెట్టుబడిగా పెట్టుకోవచ్చని 1982 చిట్ ఫండ్ చట్టమే చెబుతోందన్నారు. కేవలం కంపెనీ ఆర్జించే కమీషన్, ఇతర ఆదాయ నిల్వలను మ్యూచువల్ ఫండ్స్, షేర్లు మొదలైన వాటిలో పెట్టుబడులుగా పెట్టారు. 2022 మార్చి 31 నాటికి కంపెనీ లిక్విడ్ అసెట్స్/ఆస్తులు విలువ రూ. 2.723 కోట్లు. చందాదారులకు చెల్లించాల్సింది కేవలం రూ. 1170 కోట్లు మాత్రమే అన్నారు. మార్గదర్శి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నయ్, మార్గదర్శి చిట్స్ (కర్ణాటక) ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు మరియు ఉషాకిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ అనే మూడు అనుబంధ సంస్థలను కలిగి ఉంది. ఇదే విషయాన్ని కంపెనీ చట్టంలోని నిబంధనల ప్రకారం 31.03.2022 నాటికి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌లలో బహిర్గతం చేశారు. ఈ మూడు సంస్థలు మాత్రమే అయా రాష్ట్రాల్లో మాత్రమే చిట్ ఫండ్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయి. మార్గదర్శి చిట్ ఫండ్ రహిత వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని చెప్పడం అర్ధరహితమన్నారు. సిఐడికీ కనీసం బ్యాంక్ స్టేట్‌మెంట్‌ల వెరిఫికేషన్, ప్రాథమిక అకౌంటింగ్ సూత్రాలపై ఎటువంటి అవగాహన లేనట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీన చెక్కులను, వసూళ్లను నగదు రూపంలో లెక్కిస్తారు. అకౌంట్ లో క్రెడిట్ చేయబడినప్పుడు బ్యాంక్ బ్యాలెన్స్ లలో ప్రతిబింబిస్తాయి. ఇది సాధారణంగా ఆమోదించబడిన అకౌంటింగ్ విధానం. సిఐడీకి ఈ విషయం తెలియకపోవడం హాస్యాస్పదమన్నారు.

చిట్ ఫండ్స్ చట్టం- 1982 లో పేర్కొన్న నిబంధనలలో "డిపాజిట్" అనే పదం నిర్వచించబడలేదు. కానీ, చట్టంలోని సెక్షన్ 73 మాత్రం రిజర్వ్ బ్యాంక్ పాత్రను నిర్దేశిస్తుందన్నారు.

చిట్ ఫండ్స్ చట్టం- 1982, సెక్షన్ 73 రిజర్వ్ బ్యాంక్ యొక్క సలహా పాత్ర గురించి స్పష్టంగా వివరిస్తోందన్నారు.

ఈ చట్టానికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ పాలసీ ప్రశ్నలపై తన స్వంత సూచనలు గానీ లేదా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనలపై తగిన సలహాలను గానీ ఇవ్వవచ్చు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అర్.బి. ఐ చిట్ ఫండ్ కంపెనీలను "ఇతర నాన్ బ్యాంకింగ్ కంపెనీలు"గా వర్గీకరించింది. నాన్ బ్యాంకింగ్ కంపెనీలు తనకు వచ్చే కమీషన్ తో వ్యాపారం చేయకూడదని సిఐడీ నిరూపించగలదా? అని ప్రశ్నించారు.

# కొడాలి నాని రాజకీయ జోకర్: సూర్యప్రకాష్



కొడాలి నాని ఓ పేకాట బ్రోకర్ అని. రాజకీయాల్లో జోకర్ లాంటివాడని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది పట్ల సూర్య ప్రకాష్ పేర్కొన్నారు. పత్తికొండ నియోజకవర్గం యువగళం క్యాంప్ సైట్ నుండి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... " గుడివాడ ప్రజలకు క్యాసినోను పరిచయం చేసిన వ్యక్తి కొడాలి నాని. కొడాలి నాని లాంటి పనికిరాని వ్యక్తులు దేశంలోనే ఉండరు. కొడాలి నానికి రాజకీయ జీవితం తెలుగుదేశం పార్టీ పెట్టిన బిక్ష. కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గుడివాడలో అనేక టిడ్కో ఇళ్లను, పేదలకు పక్కా గృహాలను నిర్మించి ఇచ్చింది. కొడాలి నాని అధికారంలోకి వచ్చాక ఒక్క ఇల్లైనా పూర్తి చేశారా? గుడివాడలో కొడాలి నాని దుర్మార్గాలు అధికమయ్యాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. కొడాలి నాని రాష్ట్రానికి పట్టిన ఒక చీడపురుగు లాంటివాడు. రాత్రి చాలా పొద్దుపోయాక చంద్రబాబు నాయుడు నిమ్మకూరుకు వెళ్లినాగాని జనం అధికంగా వచ్చి ఆయనకు స్వాగతం పలికారు. కొడాలి నాని ఈ విషయాన్ని మరిచి.. చంద్రబాబు నిద్రపోవటానికి ఇల్లు కూడా ఎవరు ఇవ్వలేదని మాట్లాడటం సిగ్గుమాలిన చర్య. చంద్రబాబు నాయుడు ఎక్కడికి వెళ్లినా బస్సులోనే బస చేస్తారన్న విషయం కొడాలి నానికి బహుశా తెలియదు కాబోలు. గుడివాడ రూపురేఖలనే మార్చేస్తానని చెప్పి నాలుగు సంవత్సరాలు గడచినా గుడివాడకు ఏమీ చేయలేకపోయారు. సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. టీడీపీ నాయకులను తిడుతున్నావు. తెలుగుదేశానికి ఎవరు వెన్నుపోటు పొడిచారో కొడాలి నాని ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి. మంత్రిగా ఉన్నప్పుడు తన శాఖలో ఏం జరుగుతోందో తెలుసుకోలేని వ్యక్తి కొడాలి నాని. చంద్రబాబు షూ పాలిష్ చేసి బి ఫాం తీసుకెళ్లిన వ్యక్తి కొడాలి నాని. ఇంటి ముందు రోడ్డు వేసుకోలేని కొడాలి నాని రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తాడు? ఒక ఎమ్మెల్యే మూడు సంవత్సరాలు మంత్రి పదవి వెలగబెట్టినా ప్రజలకు ఉపయోగం శూన్యం. గుడివాడ మున్సిపాల్టీలో టీడీపీ ప్రభుత్వం 3 ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించి, పైప్ లైన్లు వేసింది. వాటి నుంచి నీటిని ప్రజలకు అందించేని దద్దమ్మ కొడాలి నాని. గుడివాడలో వైసీపీ నాయకులే ఆత్మహత్యలు చేసుకుంటుంటే చేతకాక చూస్తూ ఊరుకున్న వ్యక్తి కొడాలి నాని. తిన్నింటి వాసాలు లెక్కపెట్టం కొనాటి నాని నైజం. నూజివీడులో టీడీపీ ఆవిర్భావం తరువాత ఇంత పెద్ద సభ ఎప్పుడూ జరగలేదు.

ఇది చూసి కొడాలి నానికి ఫ్రస్టేషన్ పీక్ కు వెళ్లింది. పేదలకు పంచాల్సిన రేషన్ బియ్యాన్ని కూడా అమ్ముకున్న వ్యక్తి. రాబోయే పది నెలల్లో ప్రజలు కొడాలి నాని కి సినిమా చూపించబోతున్నారు" అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది పట్ల సూర్య ప్రకాష్ జోస్యం చెప్పారు.

## సీఎం చేతిలో సీఐడీ పకోడీలా మారింది: అచ్చెన్నాయుడు



సీఐడీ సీఎం చేతిలో పకోడీలా మారిందని టీడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మార్గదర్శి వ్యహహారంపై మాట్లాడిన న్యాయవాదులకు సీఐడీ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఇది యావత్ న్యాయ వ్యవస్థ పై జరుగుతున్న దాడిగా అభివర్ణించారు. ఇన్నాళ్లు ప్రతిపక్ష నేతల గొంతు నొక్కిన జగన్ ఇప్పుడు న్యాయవాదుల నోరు నొక్కుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ నేతలు తప్ప ఇంకెవరూ మాట్లాడకూడదన్నట్టు జగన్ వైఖరి ఉందన్నారు. సీఐడీ నోటీసులు భావస్వేచ్ఛ ప్రకటనకు వ్యతిరేకమన్నారు. న్యాయవాదులకు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ సెక్షన్ 126 కింద వృత్తి వ్యవహారం గురించి ఎవరికీ ప్రశ్నించే హక్కు లేదన్నారు. సీఐడీ అధికారులు ఓవరాక్షన్ మానుకోవాలి లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## విభిన్న ప్రతిభావంతులకు టీడీపీ అండగా ఉంటుంది

విభిన్న ప్రతిభావంతుల హక్కుల కోసం తమ టీడీపీ అండగా ఉంటుందని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) హామీ ఇచ్చారు. సోమవారం ఆల్ ఇండియా విభిన్న ప్రతిభావంతుల (వికలాంగులు) హక్కుల పోరాటం కమిటీ ఆధ్వర్యంలో హక్కుల సాధనకై వారంతా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వారికి 6వేల పింఛన్ ఇవ్వాలని, కాకినాడ జిల్లాలో సుమారు 50 శాఖల నుంచి నాలుగు శాతం ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, అలాగే వికలాంగులకు వివాహం చేసుకుంటే ప్రభుత్వం మంజూరు చేసే నిధిని అమలు చేయాలని, వారికి ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా జగనన్న కాలనీ పేరుతో ఉచితముగా ఇవ్వాలని, 2016 చట్టంను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీల అమలుకాని పక్షంలో వారి పోరాటాలకు తమ పార్టీ టీడీపీ, అధినేత చంద్రబాబు మద్దతుగా ఉంటారని వారికి హామీ ఇచ్చారు. అంతకు ముందు విభిన్న ప్రతిభావంతులతో కలిసి జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లకు వనమాడి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పేరాబత్తుల రాజశేఖర్, మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, జంక్షన్ బాబ్జి, పలివెల రవి , ఒమ్మి బాలాజీ, విభిన్న ప్రతిభావంతుల సంఘం జేఏసీ నాయకులు జి కొండలరావు, బొత్స యేసు, పెమ్మాడి సూరిబాబు, రాయుడు నాగేశ్వరరావు, మహమ్మద్ షకీర్ తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం
https://www.telugudesam.org/

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీని నమ్మశక్యం కాని గొప్ప దార్శనికత గల వ్యక్తిగా అమెరికా వాణిజ్యమంత్రి ప్రశంసించారు. భారత్‌ను ప్రపంచ శక్తిగా తీర్చిదిద్దేందుకు ఎంతో అంకిత భావంతో కృషి చేస్తున్న విశ్వనాయకుడిగా మోదీని ఆమె పేర్కొన్నారు.

- జీనా రెమాండో, అమెరికా వాణిజ్యమంత్రి



# మహారాష్ట్ర భూషణ్‌కు వడదెబ్బ!

## 11 మంది మృతి, 20 మంది ఆసుపత్రిపాలు



నవీ ముంబైలో జరిగిన 'మహారాష్ట్ర భూషణ్' అవార్డు కార్యక్రమం అపశ్రుతి చోటుచేసుకుని రసాభాసగా మారింది. దేశవ్యాప్తంగా ముదిరిన ఎండల ప్రభావం ఈ కార్యక్రమంపై కూడా చూపింది. ప్రచండ సూర్య ప్రతాపానికి ఈ కార్యక్రమానికి హాజరైన వారు వడదెబ్బకు గురికావడంతో కనీసం 11మంది మృతి చెందారు. మరో 20 మంది వడదెబ్బతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారని సోమవారం ఒక అధికారి తెలిపారు. కార్యక్రమంలో హాజరైనారిలో చాలామంది సొమ్మసిల్లి పడిపోవడం కనిపించింది. ఆదివారం రాయ్‌ఘడ్ జిల్లాలోని ఖర్ఘర్ ప్రాంతంలోని బహిరంగ మైదానంలో లక్షలాది మంది హాజరైన ఈ కార్యక్రమం జరగడంతో వడదెబ్బతో కనీసం 11 మంది మరణించారు. నలభై నాలుగు మంది ఖర్ఘర్, చుట్టుపక్కల ఐదు ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో 20 మంది ఇంకా చికిత్స పొందుతున్నారని, మిగిలిన వారు డిశ్చార్జ్ అయ్యారని రాయగడ జిల్లా సమాచార అధికారి తెలిపారు. 11 మరణాలకు సంబంధించి ఖార్ఘర్ పోలీసులు ప్రమాద మరణ నివేదికలు (ఏడీఆర్) నమోదు చేసినట్లు ఒక అధికారితెలిపారు. మృతుల్లో ఎనిమిది మంది మహిళలున్నారు. పది మంది మృత దేహాలను వారి బంధువులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఖర్ఘర్‌లోని 306 ఎకరాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి లక్షలాది మంది తరలివచ్చారు. స్థలానికి సమీపంలోని వాతావరణ కేంద్రం గరిష్ట ఉష్ణోగ్రత 38 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత అజిత్ పవార్ ఆదివారం అర్ధరాత్రి నవీ ముంబైలోని కమోథే వద్ద ఉన్న ఎంజీఎం ఆస్పత్రిని సందర్శించి వడదెబ్బతో బాధపడుతూ అక్కడ చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఈ సంఘటన 'అత్యంత దురదృష్టకర'మని, రోగులు త్వరగా కోలుకునేలా చూడటం ప్రాధాన్యత అని అన్నారు. ఇది మహారాష్ట్ర ప్రభుత్వ విధి అని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేర్కొన్నారు. ఏప్రిల్-మే నెలల్లో ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉంటాయని అందరికీ తెలిసిన విషయమేనని ఆయన వ్యాఖ్యానించారు.

'అందుకే, అవార్డు ఫంక్షన్‌కు మధ్యాహ్న సమయాన్ని ఎవరు నిర్ణయించారు అనే దానిపై విచారణ జరగా'లని ఎన్‌సిపి నాయకుడు అన్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆధ్యాత్మిక నాయకుడు, సంఘ సంస్కర్త అప్పాసాహెబ్ ధర్మాధికారికి మహారాష్ట్ర భూషణ్ అవార్డును అమిత్ షా ప్రదానం చేశారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆదివారం నవీ ముంబైలోని ఆసుపత్రి వెలుపల విలేకరులతో మాట్లాడుతూ, కనీ సం 50 మంది అక్కడ చేరారని, వారిలో 24 మంది ఇప్పటికీ ఆసుపత్రిలో ఉన్నార ని, మిగిలిన వారు ప్రాథమిక చికిత్స తర్వాత డిశ్చార్జ్ అయ్యారని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరి హారం అందజేస్తామని సీఎం తెలిపారు.

## నా ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర : మమతా బెనర్జీ

తన ప్రభుత్వాన్ని కూలగొట్టేందుకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కుట్ర చేస్తున్నారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లోని ఎంపీ స్థానాల్లో 35 స్థానాలు బీజేపీకి కట్టబెడతం ద్వారా తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని అమిత్ షా ఇచ్చిన పిలుపును ఆమ తప్పు పట్టారు. ఆయన వ్యాఖ్య రాజ్యాంగ విరుద్ధమైనదని షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రిగా, ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్య నిర్మాణాన్ని పరిరక్షించ డం ఆయన కర్తవ్యం. బదులుగా, తన అహంకారంతో, ఎన్నుకోబడిన ప్రభు త్వం దాని పదవీకాలం పూర్తికాకుండానే పడిపోతుందని హెూంమంత్రి స్వయంగా చెప్పినప్పుడు కుట్ర పన్నుతు న్నట్లు అనిపించింది. ఏ చట్టం ప్రకారం అలా ఆయన చేయగలరు?"అని మమ తా బెనర్జీ సోమవారం రాష్ట్ర సెక్రటేరి యట్ నబన్న నుంచి అన్నారు. పుల్వా మా దాడికి సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీపై జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఇటీవల చేసిన ఆరోపణలపై దృష్టిని ఆకర్షించిన బెనర్జీ, 'నిజం వెలికితీసేందుకు' సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో ఉన్నత స్థాయి న్యాయ విచారణను కూడా డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం జగదీశ్ షట్టర్



ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కర్ణాటలో బీజేపీ చిక్కులెదుర్కొంటొంది. ఎన్నికల వేళ నేతలంతా ఐక్యంగా పార్టీ విజయం కోసం పనిచేయాల్సిన తరుణంలో రోజుకో నేత పార్టీని వీడుతున్నారు. మే 10న రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ సీనియర్ నేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ షెట్టర్ కాంగ్రెస్‌లో చేరారు. ఏప్రిల్ 17న కాంగ్రెస్‌లో చేరిన కొద్ది నిమిషాలకే కేపీసీసీ అధ్యక్షుడు డి.కె. హుబ్బళ్లి-ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసేందుకు శివకుమార్ 'బి' ఫారాన్ని షెట్టర్‌కు అందజేశారు. షెట్టర్ 1994 నుంచి ఆరుసార్లు ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన అన్ని ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్‌పై గెలిచారు. మే 10న జరగనున్న కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అధికార బీజేపీ ఆయనకు టికెట్ నిరాకరించింది. తొలిసారిగా ఆయన కాంగ్రెస్ టిక్కెట్‌పై ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. 67 ఏళ్ల లింగాయత్ నాయకుడు బెంగళూరులోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎం.బి. పాటిల్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. షెట్టర్‌కు కాంగ్రెస్ పార్టీ జెండాను, పుష్పగుచ్ఛాన్ని ఖర్గే అందించారు.

## కలోడా ఖుర్ద్ చౌపాల్‌లోకి మహిళలకు అనుమతి

జింద్ జిల్లాలోని కలోడా ఖుర్ద్ గ్రామంలోని గ్రామ చౌపాల్‌లోకి ప్రవేశించడం ద్వారా 75 ఏళ్లలో మొదటిసారిగా మహిళలు సామాజిక నిషేధాన్ని బద్దలు కొట్టారు. మహిళలు హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలని సిర్సా బీజేపీ ఎంపీ సునీతా దుగ్గల్ సమావేశానికి హాజరైన పురుషులను కోరారు. మొదట్లో, గ్రామస్థులు సంప్రదాయాన్ని ఉటంకిస్తూ తిరస్కరించారు, కానీ దుగ్గల్ నేటి కాలంలో ఆ సంప్రదాయానికి అర్థం లేదని వాదించడంతో చివరికి అంగీకరించారు.

## విజయాలపై బీజేపీ దేశ వ్యాప్త ప్రచారం

ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్‌డీయే సర్కారు తొమ్మిదేళ్ళ పాలనపై దేశవ్యాప్త ప్రచారం చేయడానికి బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మే 15 నుంచి జూన్ 15 వరకు నెలరోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనుంది. ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు కార్యక్రమాలపై ప్రచారం చేయాలని బీజేపీ ఎంపీలందరికీ ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రతి నియోజకవర్గంలో విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేలా కమలనాథులు ప్రణాళికలు రూపొందిం చారు. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, వైద్యులు, క్రీడాకారులు, కళాకారులు, వ్యాపారులు, వ్యాపారుల వంటి నిపుణులను సంప్రదించాలని అధిష్టా నం సూచించింది. మోదీ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో టచ్‌లో ఉండాలని, వారి జీవితంలో వచ్చిన మార్పులను అందరికీ తెలిసేలా కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించింది. అలా గే కొత్త ఓటర్లను సంప్రదించాలని,మత పెద్దలు, మాజీ సైనికులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు మొదలైన వారిని సంప్రదించాలని అధిష్టానం సూచించింది. రైతులు, కూలీలు, పేదలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, మహిళలు, యువత, గ్రామీణాభివృద్ధి కోసం చేసిన పనులను ప్రచారం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచారం కింద చేపడుతున్న కార్యక్ర మాల గురించి అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమాచారాన్ని ప్రొఫార్మాలో నింపాలని ఎంపీలకు అధిష్టానం ఆదేశించింది.

## ఢిల్లీ చేరుకున్న రష్యా డిప్యూటీ పీఎం

రష్యా ఉప ప్రధానమంత్రి, పరిశ్రమలు, వాణిజ్య మంత్రి డెనిస్ మంటురోవ్ ఇంటర్‌గవర్నమెంటల్ కమిషన్ సమావేశానికి ఇక్కడకు వచ్చారు. అక్కడ ఏప్రిల్ 18న విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో ఆయన కలుస్తారు. ఉక్రెయిన్ యుద్ధం ముదిరినప్పుడు, రష్యా, భారతదేశం రక్షణ వాణిజ్యాన్ని తేలడానికి మార్గాలు అన్వేషిస్తున్నాయి. మంతురోవ్‌తో పాటు 95 మంది సభ్యుల హై-పవర్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం జైశంకర్‌తో సమావేశమైంది. "ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక, మానవతా సహకారం విస్తృత శ్రేణి సమస్యలపై చర్చించడానికి ఇరు పక్షాలు ప్లాన్ చేస్తున్నాయి. మంతు రోవ్ తన బసలో అనేక ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహిస్తారు" అని రష్యా రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మంతురోవ్ ప్రతినిధి బృందంలో రష్యా అధ్యక్షుడి వ్యవహారాల మొదటి డిప్యూటీ మేనేజర్ పావెల్ మిఖైలోవిచ్ ఫ్రాడ్కోవ్, బ్యాంక్ ఆఫ్ రష్యా మొదటి డిప్యూటీ ఛైర్మన్ వ్లాదిమిర్ విక్టోరోవిచ్ చిస్తుఖిన్ ఉన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఇటీవల భారీ భూకంపం విపత్తుతో అతలాకుతలమైన టర్కీలో మళ్లీ సోమవారం తెల్లవారుజామున మళ్లీ భూకంపం సంభవించింది. అప్సిన్ నగరంలో 10 కిలోమీటర్ల లోతులో సంభవించిన భూకంపంతో ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందారు.



# ప్రపంచాన్ని మత్తులో ముంచెత్తుతున్న సిరియా!




నికోసియా - సిరియా ప్రపంచంలోనే అతిపెద్ద నార్కో-స్టేట్‌గా అవతరించింది. ఎందుకంటే అది ఉత్పత్తి చేసే మాదక ద్రవ్యాన్ని యాంఫెటమైన్. దీనిని క్యాప్టాగన్ లేదా 'ఎదల కోక్' అని పిలుస్తారు. ఈ మాదకద్రవ్యం ద్వారానే సిరియాకు 50 శాతానికి పైగా విదేశీ కరెన్సీ లభిస్తోంది. ముఖ్యంగా కాలిన్స్ డిక్షనరీ "నార్కో-స్టేట్"ని నిర్వచించింది. దీనిలో మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారం ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన భాగాన్ని ఏర్పరుస్తోందని తేలింది. క్యాప్టాగన్ అనేది యాంఫేటమిన్. కెఫిన్‌లతో కూడిన సింథటిక్ ఉద్దీపన. ఇది అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన చట్టవిరుద్ధమైన డ్రగ్. 1961లో జర్మన్ ఫార్మాస్యూటికల్ కంపెనీ మొట్టమొదట అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజార్డర్, నార్కోలెప్సీ, డిప్రెషన్ వంటి ఆరోగ్య పరిస్థితులకు చికిత్స చేయడానికి క్యాప్టాగన్‌ను పరిచయం చేసింది. అయితే కొన్ని సంవత్సరాల తర్వాత. శాస్త్రవేత్తలు ఔషధవ్యసనపవ వల్ల మానసిక. శారీరక ఆరోగ్యంపై దాని ప్రతికూల ప్రభావాలను గ్రహించారు.దాంతో దీన్ని నిషేధించారు. గల్ఫ్ రాష్ట్రాల్లోని యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన వినోద ఔషధాలలో (పార్టీ పిల్స్) క్యాప్టాగన్ ఒకటి. తయారీ సమయంలో మాత్ర ధర కేవలం డాలర్ మాత్రమే ఉంటుంది. కానీ కొనుగోలుదారులను చేరుకునేసరికి వివిధ మార్గాలు, చెక్‌పోస్టులు దాటవలసి ఉంటుంది కాబట్టి, స్మగ్లర్లు, సైనికులు, రహస్య పోలీసులు, వివిధ యుద్ధనాయకులకు చాలా లంచాలు చెల్లించవలసి ఉంటుంది. అవినీతి కస్టమ్స్ అధికారులు దాని ధర 14- 20 డాలర్ల వరకు పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం. ప్రధానంగా గల్ఫ్ ప్రాంతానికి ఎగుమతయ్యే అతిపెద్ద క్యాప్టాగన్‌ను ప్రస్తుతం ఉత్పత్తి చేస్తున్న దేశం సిరియా. 2011లో అధ్యక్షుడు బషర్ అల్-అస్సాద్ నిరసనకారులపై క్రూరమైన అణిచివేతతో అనేక దేశాలు ఆంక్షలు విధించాయి, లేదా సిరియాతో వ్యాపారాన్ని నిలిపివేసినందున లెబనాన్ హిజ్బుల్లా సహకారంతో పాలన ప్రధానంగా గల్ఫ్ దేశాలకు ఔషధాల ఉత్పత్తి,ఎగుమతిని వేగవంతం చేసింది.

## 75 ఏళ్ల శ్రీలంక విఫల రాజ్యం :చంద్రికా బండారునాయకే



కొలంబో - 1948లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఆశించదగిన సామాజిక సూచికలను కలిగి ఉన్నప్పటికీ, 75 ఏళ్ల శ్రీలంక విఫలమైన దేశమని మాజీ అధ్యక్షురాలు చంద్రికా బండారునాయకే కుమారతుంగ ఆదివారం అన్నారు. 'ఒక దేశం గణనీయమైన పురోగతిని సాధించడానికి 75 సంవత్సరాలు ఎంతో విలువైన సమయం. వలస పాలకుల 450 సంవత్సరాల విధ్వంసం తర్వాత కూడా స్వాతంత్ర్యం సమయంలో శ్రీలంక అత్యుత్తమ సామాజిక-ఆర్థిక సూచికలను కలిగి ఉంది. నేడు 75 ఏళ్ల వయస్సులో శ్రీలంక ఒక విఫలమైన రాజ్యంగా ఉం'దని సౌత్ ఏషియా ఫౌండేషన్, చెన్నైలోని ఏషియన్ కాలేజ్ ఆఫ్ జర్నలిజం నిర్వహించిన ఆన్‌లైన్ ఈవెంట్‌లో యునెస్కో గుడ్‌విల్ అంబాసిడర్ మదంజీత్ సింగ్ మెమోరియల్ లెక్చర్ 2023ని అందిస్తూ ఆమె అన్నారు. శ్రీలంకలోని అత్యంత శక్తిమంతమైన రాజకీయ వంశానికి చెందిన 77 ఏళ్ల మాజీ దేశాధినేత తాము దేశ పరిస్థితులను చక్కదిద్దుకోలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. 'ప్రభుత్వం దివాలా తీసినట్లు ప్రకటించింది. ఆర్థిక వ్యవస్థ చితికిపోయింది. రైతు వ్యవసాయం, చిన్న మధ్యతరహా పరిశ్రమలు మనుగడ కోసం పోరాడుతున్నాయి లేదా ఇప్పటికే మూతపడ్డాయి. పర్యాటక రంగం అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. పెద్ద పరిశ్రమలు ఉద్యోగులను తొలగిస్తున్నా'యని చంద్రిక అన్నారు.

## జాతినుద్దేశించి ప్రసంగించనున్న మాక్రాన్



పారిస్ - వివాదాస్పద పెన్షన్ సంస్కరణ చట్టంలో సంతకం చేసిన తర్వాత మొదటిసారి ఫ్రాన్స్‌ను ఉద్దేశించి అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రసంగించనున్నారు. మార్పుల వల్ల తలెత్తిన రాజకీయ , సామాజిక సంక్షోభం కొనసాగుతున్న నేపథ్యంలో జాతినుద్దేశించి మే ఒకటిన ఆయన జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. పదవీ విరమణ వయస్సును 62 నుంచి 64కి పెంచడానికి రాజ్యాంగ న్యాయస్థానం ధ్రువీకరించిన కొద్ది గంటల తర్వాత మాక్రాన్ శనివారం ప్రారంభంలో చట్టంపై సంతకం చేశారు. మూడు నెలల నిరసనలు, సమ్మెల తరువాత వామపక్షాలు, యూనియన్లు వెనక్కి తగ్గబోమని ప్రకటించాయి. పోల్స్ నిలకడగా మెజారిటీ ఫ్రెంచ్ సంస్కరణను వ్యతిరేకిస్తున్నట్లు చూపించాయి, ప్రభుత్వం దీనిని ఓటింగ్ లేకుండా ఆమోదించడానికి అనుమతించే వివాదాస్పద యంత్రాంగాన్ని ఉపయోగించి పార్లమెంటులో ప్రవేశించింది.

## తూర్పు ఉక్రెయిన్‌పై రష్యా దాడి: 11 మంది మృతి



కైవ్ - ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంపై రష్యా సైనిక దాడిలో పిల్లలు సహా 11మంది మరణించారు. గత శనివారం తూర్పు ఉక్రేనియన్ నగరమైన స్లోవియన్స్క్‌లోని నివాస భవనంపై రష్యా జరిపిన దాడుల్లో కనీసం ఐదుగురు మరణించారని. మరికొందరు శిథిలాలలో చిక్కుకుని ఉన్నారని స్థానిక గవర్నర్ చెప్పారు.తూర్పు ఉక్రెయిన్ స్లోవియన్స్క్‌లోని ఫ్లాట్‌ల బ్లాక్‌పై రష్యా జరిపిన దాడిలో మరణించిన వారి సంఖ్య శనివారం 11కి చేరుకుంది. ఎందుకంటే మాస్కో బఖ్‌ముట్ సమీపంలో పురోగతిని ప్రకటించింది. స్లోవియన్స్క్ ఉక్రెయిన్ నియంత్రణలో ఉన్న తూర్పు డొనెట్స్క్ ప్రాంతంలో ఒక భాగంలో ఉంది. గత శుక్రవారం ఏడు క్షిపణులల దాడిలో ఐదు భవనాలు. ఐదు గృహాలు. ఒక పాఠశాల పరిపాలనా భవనం ధ్వంసమయ్యాయి. "స్లోవియన్స్క్ షెల్లింగ్ బాధితుల సంఖ్య 11 మందికి పెరిగింది" అని ఈ ప్రాంతంలోని స్టేట్ ఎమర్జెన్సీ సర్వీస్ ప్రతినిధి వెరోనికా బఖల్ టెలివిజన్ తెలిపింది. స్లోవియన్స్క్ బఖ్ముట్ ఫ్రంట్‌లైన్ హాట్‌స్పాట్‌కు వాయువ్యంగా 45 కిలోమీటర్లు (27 మైళ్ళు) దూరంలో ఉంది.

## దుబాయ్ అపార్ట్‌మెంట్ అగ్ని ప్రమాదం మృతుల్లో నలుగురు భారతీయులు

దుబాయ్ - దుబాయ్‌లోని నివాస భవనంలో భారీ అగ్నిప్రమాదం సంభవించి 16 మంది మృతి చెందగా వారిలో కేరళకు చెందిన దంపతులు సహా నలుగురు భారతీయులున్నారు. మరో తొమ్మిది మంది గాయపడినట్లు అధికారులు ఆదివారం తెలిపారు. దుబాయ్‌లోని పురాతన ప్రాంతాల్లో ఒకటైన అల్-రాస్ ప్రాంతంలోని ఐదు అంతస్తుల అపార్ట్‌మెంట్ భవనంలోని నాలుగో అంతస్తులో మంటలు చెలరేగాయి. ఇతర ప్రాంతాలకు వ్యాపించినట్లు వారు తెలిపారు.

## పాలక సంకీర్ణంతో ఇమ్రాన్ పార్టీ చర్చలకు సిద్ధం

ఇస్లామాబాద్ - పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పిఎంఎల్-ఎన్) నేతృత్వంలోని పాలక కూటమి, ప్రతిపక్ష పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) పరోక్ష చర్చల్లో పాల్గొనడానికి ప్యానెళ్లను ఏర్పాటు చేశాయి. ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో రెండు రాజకీయ పక్షాల మధ్య సంవత్సరానికి పైగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయని సోమవారం మీడియా నివేదిక తెలిపింది. జమాత్-ఎ-ఇస్లాం (జేఐ) చీఫ్ సిరాజుల్ హక్ జోక్యంతో రెండు పార్టీల మధ్య ప్రతిష్టంభనకు తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. శనివారం ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్, పిటిఐ చీఫ్ ఇమ్రాన్ ఖాన్‌లతో సిరజుల్ వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. రెండు వైపుల నుండి "సానుకూల స్పందన వచ్చిందని తెలిపారు.

## సూడాన్ ఘర్షణల్లో 61 మంది మృతి

ఆఫ్రికా దేశం సూడాన్‌లో సైన్యానికి, శక్తిమంతమైన పారామిలిటరీ దళానికి మధ్య మొదలైన పోరులో ఒక్కరోజు వ్యవధిలోనే 61 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 670 మంది గాయపడ్డారు. మృతుల్లో భారతదేశ వాసి ఆల్బర్ట్ అగస్టీన్ ఒకరు. ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న ఆయన స్వస్థలం కేరళలోని కన్నూర్. ఐరాస ఆహార సంస్థకు చెందిన ముగ్గురు ఉద్యోగులు కూడా ప్రాణాలు కోల్పోయారు. రాజధాని ఖార్టూమ్ సహా వివిధ ప్రాంతాల్లో ఇరువర్గాల మధ్య పోరు ముమ్మరంగా సాగుతోంది. దీంతో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఆశలకు ఎదురుదెబ్బ తగిలినట్లయింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. 2021 అక్టోబరులో సైనిక తిరుగుబాటుతో సూడాన్‌లో ప్రజాస్వామ్యం కుప్పకూలింది. ఆ తర్వాత పారామిలిటరీ గ్రూపు 'శీఘ్ర మద్దతు దళం' (ఆర్ఎస్ఎఫ్)తో సైన్యానికి విభేదాలు పెరిగాయి. మునుపటి పరిస్థితి పునరుద్ధరించడానికి రాజకీయ పార్టీలతో ఒప్పందం కుదుర్చుకునే ప్రయత్నాలు మొదలైనా, ఉద్రిక్తతల నడుమ అది ఇంతవరకు సాధ్యం కాలేదు. యుద్ధవిమానాలు, మెషీన్ గన్‌లు అమర్చిన ట్రక్కులు సహా సాయుధ వాహనాలతో జనసమ్మర్ద ప్రాంతాలపై కాల్పులు జరుపుతుండడంతో ఎక్కడ చూసినా భీతావహ దృశ్యాలే కనిపిస్తున్నాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

మెంతులు రక్త వృద్ధిని కలిగిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ను తగ్గించి రక్తనాళాల్లో ఉన్న కొవ్వును కరిగించడం వల్ల గుండె జబ్బులు దరి చేరవు. అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు మెంతులు అద్భుత ఔషధం అంటే అతిశయోక్తి కాదు.



# వేసవిలో చల్లదనం కోసం..



ఎండలు చూస్తే మండిపోతున్నాయి. ఎండల నుంచి చల్లదనం కోసం కొన్ని చిట్కాలను పాటిస్తే వడదెబ్బకు గురికాకుండా ఉండొచ్చు. మెంతులు తినడానికి చేదుగా అనిపించినా చక్కని సువాసన మరెన్నో ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. మెంతులు పొడర్ చేసి ఒక స్పూన్ మెంతి పొడర్ ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లలో వేసి పావు గంట సేపు పక్కన పెట్టేయాలి. తర్వాత వడపోసుకుని ఇలా క్రమం తప్పకుండా తాగితే శరీరంలోని చెడు కొవ్వు కరిగి కొద్ది రోజుల్లోనే బరువు తగ్గుతారు. అందానికి మన చర్మ సౌందర్యానికి కూడా చాలా బాగా పనిచేస్తాయి. కొంచెం పెరుగులో ఒక టీ స్పూన్ మెంతిపిండి వేసి బాగా కలిపి కొద్ది సేపు నానిన తరువాత ముఖానికి ప్యాక్ లా వేసుకోవాలి. ఇదే పేస్ట్ కొంచెం ఎక్కువగా కలుపుకుని జుట్టుకి కూడా (జుట్టుకి అయితే మెంతులను కొంచెం ఎక్కువ సేపు పెరుగులో నానబెట్టాల్సి ఉంటుంది) పట్టించుకోవచ్చు. తలకు పెట్టుకుంటే చలవ చేస్తుంది తలలో పుట్టే వేడి ని హరిస్తుంది. ఇక ముఖానికి వేస్తే ముఖ చర్మం పై ఉన్న ముడతలు మృతకణాలు మొటిమల మచ్చలు తొలగిపోతాయి. ముఖం ఆరోగ్యంగా కాంతివంతంగా మెరుస్తూ ఉంటుంది. ముఖానికి అయితే 20 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. జుట్టుకి అయితే ఒక గంట సేపు ఉంచుకోవచ్చు. ఇవే కాకుండా ఆడ వారికి ఎన్నో రుతుసంబంధ సమస్యలు. వాటికి కూడా చక్కని పరిష్కారం మెంతులు. ఒక గ్లాసు వేడి నీటిలో ఒక స్పూన్ మెంతి పొడిని వేసి కలుపుకుని ప్రతిరోజు తీసుకుంటే, నెలసరి సక్రమంగా వస్తుంది. రుతు సంబంధమైన నొప్పి నుంచి కూడా ఎలాంటి టాబ్లెట్లు వేసుకోకుండానే విముక్తి కలుగుతుంది. ఇలా తాగడం వల్ల గాయాలకి కూడా మంచి మందు,గాయాలు త్వరగా మానిపోతాయి. ఒక్కోసారి కాళ్ల, కీళ్ల నొప్పులు వేధిస్తూ ఉంటాయి వాటికి కూడా మెంతులు మంచి ఔషధంగా పనిచేస్తుంది. నొప్పిగా ఉన్న చోట మెంతులను మెత్తగా నూరి పట్టు వేస్తే ఉపశమనం కలుగుతుంది.

## ఆరోగ్య చిట్కాలు

**1** వేసవి కాలంలో అత్యధికంగా ద్రాక్ష పండ్లను తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని వైద్యనిపుణులు అంటున్నారు. దీంతో శరీరంలో నీటి శాతం అధికంగా ఉంటుంది.



**2** అత్యధిక వేడి కారణంగా తలనొప్పి వస్తే గోరువెచ్చని నీటిలో అల్లం, నిమ్మకాయ రసంతోబాటు కాసింత ఉప్పును కలిపి త్రాగితే ఉపశమనం కలుగుతుంది.



**3** మోకాళ్ళు, మోచేతుల్లో నొప్పులు ఉంటే ఒక గ్లాసు వేడి నీటిలో నిమ్మరసం పిండి పగటిపూట రోజుకు ఎనిమిదినుంచి పది గ్లాసుల నీటిని త్రాగండి. దీంతో నొప్పులు మటుమాయం.

## హెల్ప్ డెస్క్

### వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోండి

ఎండాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్యశాఖ సూచించింది. ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం, ఏటా మార్చి నుంచి మే మధ్య వడగాడ్పులు వీస్తున్న నేపథ్యంలో మార్గదర్శకాలు రూపొందించింది. మధ్యాహ్నం 12-3 గంటల మధ్య అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలి. పిల్లలు, వృద్ధులు ఎండలోకి వెళ్లరాదు. దూపకాకున్నా నీళ్లు తాగాలి. తద్వారా శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు నీళ్ల సీసా తీసుకెళ్లాలి. ఎక్కువ నీటి పరిమాణం ఉన్న పండ్లను తినాలి. మధ్యాహ్నం పూట వండకపోవడం మంచిది. వీలైతే వంటింటి డోర్లు, కిటికీలు తెరిచి ఉంచాలి. చాయ్, కాఫీ, ఆల్కహాల్ వంటి చక్కెర అధికంగా ఉన్న ద్రవ పదార్థాలు తీసుకోవద్దు. అవి శరీరంలోని నీటిని ఎక్కువగా బయటికి పంపుతాయి. శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీ సెంటీగ్రేడ్ లేదా 104 డిగ్రీ ఫారన్‌హీట్ కన్నా పెరగడం, తల తిరగడం, నీరసంగా అనిపించడం, చర్మం పొడిబారడం, తీవ్రమైన తలనొప్పి, వాంతులు, విరేచనాలు, గుండె లయ తప్పడం వంటివి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

# మండే ఎండల నుంచి సబ్జాతో ఉపశమనం





మండే ఎండలకు తోడు వడ గాడ్పులు కూడా దడ పుట్టిస్తుంటాయి. ఎండల తీవ్రతవల్ల శరీరం డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. దాంతో వడదెబ్బ బారినపడే ప్రమాదం ఉంది. అయితే, ఈ సమస్యలకు సబ్జా గింజలు చక్కని పరిష్కారం చూపుతాయి. ఒంట్లో చల్లదనాన్ని పెంచడమేగాక, ఆరోగ్యాన్ని కాపాడే సబ్జా గింజలను వేసవి కాలంలో క్రమం తప్పకుండా తీసుకోవాలి. అయితే, ఈ సబ్జా గింజలను నేరుగా తినలేం. కాబట్టి ఇతర పానీయాలతో కలిపి తీసుకుంటే మంచి ప్రయోజనం ఉంటుంది. సాధారణంగా అయితే సబ్జా గింజలను నీళ్లలో ఒక గంటపాటు నానబెట్టి, తర్వాత వాటిని పెరుగు, మజ్జిగ, షర్బత్, మిల్క్‌షేక్ లాంటి నచ్చిన పానీయంలో కలుపుకుని తాగాలి. పెరుగు, మజ్జిగ, షర్బత్ లాంటివి నచ్చకపోతే బాగా నానబెట్టిన సబ్జా గింజలను ఒక గ్లాసు నీళ్లలో వేసి కొద్దిగా చక్కెర, ఉప్పు కలుపుకుని కూడా తాగొచ్చు. అంతేగాక సబ్జా గింజలతో సబ్జా షికంజీ షెర్బత్ చేసుకుని కూడా తాగుతారు. ఒక పెద్ద గాజు జార్‌లో కొన్ని ఐస్ ముక్కలు వేసి, కొద్దిగా చక్కెర, ఉప్పు, నిమ్మరసం, జీలకర్ర పొడి, నల్ల ఉప్పు, నానబెట్టిన సబ్జా గింజలు, నీళ్లు పోసి బాగా కలపాలి. అవసరమైతే కొద్దిగా పెరుగు, కొన్ని నీళ్లు పోసి మళ్లీ కలుపాలి. అంతే చల్లచల్లని సబ్జా షికంజీ షెర్బత్ రెడీ అవుతుంది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



దర్శకుడు బాబీ రామ్‌చరణ్ హీరోగా ఓ చిత్రం ఖరారైందని సమాచారం. పాన్ ఇండియాకు రీచ్ అయ్యేలా బాబీ చెప్పిన కథ రామ్‌చరణ్‌కు బాగా నచ్చడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అంటున్నారు. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ నటిస్తున్నారు.



## 2

వకీల్‌సాబ్ 2 స్క్రిప్ట్ వర్క్ కొనసాగుతుందని సర్‌ప్రైజ్ వార్త అందించాడు డైరెక్టర్ వేణుశ్రీరామ్. త్వరలోనే సినిమా ఉంటోందని సర్‌ప్రైజ్ వార్త చెప్పాడు.



## ఆ రెండు చిత్రాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి..

దసరా' సినిమా విజయాన్ని పురస్కరించుకొని సోషల్‌మీడియాలో అభిమానులతో ముచ్చటించిన కీర్తి సురేష్. 'మహానటి' సినిమాలో పోషించిన సావిత్రి పాత్ర తర్వాత 'దసరా' సినిమాలో వెన్నెల క్యారెక్టర్‌కు అంతటి స్పందన లభిస్తుంది కదా అని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు కీర్తి సురేష్ స్పందిస్తూ 'ఈ రెండు పాత్రలు వేటికవి ప్రత్యేకమైనవే. 'మహానటి' బయోపిక్ కాబట్టి ఆ సినిమా కోసం చేసిన కసరత్తులు వేరు. సావిత్రి పాత్రలో బరువైన భావోద్వేగాల్ని పండించడం ఓ సవాలుగా అనిపించింది. ఇక 'దసరా' చిత్రంలో పక్కా పల్లెటూరి అమ్మాయిగా కనిపించా. తెలంగాణ యాసను శ్రద్ధతో నేర్చుకున్నా. నా కెరీర్‌లో ఈ రెండు చిత్రాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి' అని పేర్కొంది. మంచి అబ్బాయి దొరికినప్పుడు తప్పకుండా పెళ్లి చేసుకుంటానని, ఆ విష యాన్ని తానే ముందుగా అందరితో పంచు కుంటా నని కీర్తి సురేష్ తెలిపింది.



## 'ఆర్ఆర్ఆర్' టీమ్‌కు సెంథిల్ గ్రాండ్ పార్టీ.. హాజరైన ప్రముఖులు

ఆర్ఆర్ఆర్' చిత్ర సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ గ్రాండ్ పార్టీ ఇచ్చారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని సెంథిల్ నివాసంలో జరిగిన ఈ పార్టీలో చిత్ర బృందం సందడి చేసింది. నటుడు రామ్‌చరణ్, దర్శకధీరుడు రాజమౌళి, ఆయన సతీమణి రమ, సంగీత దర్శకుడు కీరవాణి తదితరులు ఈ వేడుకలో సందడి చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను సెంథిల్ ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "ఆర్ఆర్ఆర్' సక్సెస్ పార్టీలో భాగమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గతేడాది విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. సుమారు 1200 కోట్లకు పైగా ఇది వసూళ్ల రాబట్టినట్లు సినీ విశ్లేషకులు అంచనా వేశారు. మరోవైపు ఈ సినిమా ఎన్నో అవార్డులు సొంతం చేసుకుంది.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## నటుడు మాధవన్ కుమారుడికి 5 స్వర్ణాలు

నటుడు మాధవన్ తనయుడు వేదాంత్ మాధవన్ మరోసారి వార్తల్లో నిలిచాడు. తాజాగా 'మలేషియన్ ఇన్విటేషనల్ ఏజ్ గ్రూప్ ఛాంపియన్‌షిప్స్'లో పాల్గొని పతకాలు సాధించాడు. ఫ్రీ స్టైల్ స్విమ్మింగ్(50మీ, 100మీ, 200మీ, 400మీ, 1500మీ) లో ఏకంగా 5 స్వర్ణాలు సాధించాడు. కుమారుడి గెలుపుతో మాధవన్ సంతోషంలో మునిగిపోయారు. ఇన్‌స్టా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

హైదరాబాద్ x ముంబై
హైదరాబాద్- రా.7.30

# రెండు బంతుల్లో మ్యాచ్‌ను తిప్పేశాడు...



ఐపీఎల్ మ్యాచులు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. చివరి వరకూ నువ్వానేనా అంటూ ఉత్కంఠ కొనసాగుతూ చివరి బంతికి విజయం సాధిస్తున్నాయి. అయితే టీ20ల్లో ఎప్పుడు ఏం జరుగుతోందో ఎవరికీ తెలియదు. గెలిచే మ్యాచ్ ఓడిపోవడం.. ఓడే మ్యాచ్ గెలవడం ఇవన్నీ ఐపీఎల్‌లో చూస్తూనే ఉన్నాం. దానికి ఉదాహరణే నిన్న జరిగిన గుజరాత్ వర్సెస్ రాజస్థాన్ మ్యాచ్. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ 177 పరుగుల స్కోరు చేసింది. లక్ష్య ఛేదనలో రాజస్థాన్‌కు మంచి ఆరంభం లభించలేదు. మంచి ఫామ్‌లో ఉన్న జోస్ బట్లర్ (0) డకౌట్ అయ్యాడు. యశస్వి జైస్వాల్ (1) కూడా విఫలమయ్యాడు. ఇలాంటి సమయంలో సంజూ శాంసన్ (60), దేవదత్ పడిక్కల్ (27) కాసేపు ఇన్నింగ్స్ చక్కదిద్దే బ్యాటింగ్ చేశారు. చివర్లో హెట్మెయర్ (56 నాటౌట్) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే చివర్లో వచ్చి మ్యాచ్ మలుపు తిప్పింది అశ్వినే. ధృవ్ జురెల్ (18) భారీ షాట్ ఆడే క్రమంలో అవుటయ్యే సమయానికి హెట్మెయర్‌పై తీవ్రమైన ఒత్తిడి పడింది. ఇక గుజరాత్ గెలుపు లాంఛనమే అనుకున్న సమయంలో అశ్విన్ తను ఎదుర్కొన్న తొలి బంతికే చక్కని డ్రైవ్‌తో బౌండరీ బాదాడు. రెండో బంతికే అద్భుతమైన సిక్సర్ బాదాడు. ఆ తర్వాతి బంతికే అశ్విన్ అవుటైనా కూడా.. అప్పటికే గుజరాత్‌కు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అశ్విన్ చెలరేగడంతో రాజస్థాన్ విజయానికి చివరి ఓవర్లో కేవలం 7 పరుగులే అవసరం అయ్యాయి. వీటిని హెట్మెయర్ సులభంగా సాధించాడు. ఇది చూసిన ఫ్యాన్స్ అశ్విన్ బ్యాటింగ్‌ను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఆడింది మూడు బంతులే అయినా.. మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడని మెచ్చుకుంటున్నారు.

# నాడు కర్ఫ్యూ సిటీ.. నేడు వ్యాక్సిన్ నగరం

## చంద్రబాబు నాయుడు











తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఇఫ్తార్ విందు జరిగింది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎప్పుడు చూసినా మత ఘర్షణలతో కర్ఫ్యూ వాతావరణంతో ఉండే హైదరాబాద్ లో మత సామరస్యాన్ని నిలిపిన ఖ్యాతి తెలుగుదేశానికి దక్కిందని ఆయన అన్నారు. కర్ఫ్యూ సిటీని వ్యాక్సిన్ తయారు చేసే కేంద్రంగా హైదరాబాద్ ను తయారు చేసింది తెలుగుదేశం అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనకు ముందు, తరువాత హైదరాబాద్ ను చూడాలని ఆయన అన్నారు. తెలుగుదేశం హయాంలో 14 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా అమలు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. అంతకుముందు హయాత్రకు ముస్లింలు వెళ్లాలంటే బొంబాయి వెళ్లాల్సి వచ్చేదని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లో అసెంబ్లీకి ఎదురుగా హజ్ హౌజ్ను నిర్మించి ఇక్కడి నుంచి హజ్ కు వెళ్లటానికి డైరెక్ట్ ఫ్లైట్లు పెట్టామని ఆయన అన్నారు. కులీకుతుబ్షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేశామని, ముస్లింలకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయటం, దుకాన్ మకాన్లు పెట్టడం, షాదీఖానాలు ఏర్పాటు చేయటం, మసీదులకు ఆర్థిక సహాయం వంటివి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. అన్ని మతాలను, కులాలను అభివృద్ధి చేసింది టీడీపీయే అన్నారు. తెలుగుదేశం చేసిన అభివృద్ధి శాశ్వతమని, చరిత్ర ఉన్నంతవరకు తెలుగుదేశం చేసిన అభివృద్ధి నిలిచి ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఉన్న ముస్లింలందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో మంచి పనులు చేసినవారికి అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలతో ముస్లింలు పవిత్రలవుతున్నారని ఆయన అన్నారు. క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మికతల కలయికగా రంజాన్ మాసం ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్రెడ్డి, బక్కని నర్సింహులు, రాష్ట్ర పార్టీ సమన్వయ కర్త కంభంపాటి రామ్మోహన్ రావు, పార్టీ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, తిరునగరి జ్యోత్స్న, అలీ మస్కతీ, వాసిరెడ్డి రామనాథం, జియ్యని సురేష్, కనగల సాంబశివరావు, రవీంద్ర చారి, కార్యదర్శులు షేక్ బాబా ఖాదర్, సాయి తులసి, తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జయరామ్, ఎస్సి సెల్ అధ్యక్షుడు అశోక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపి, బిసి సెల్ అధ్యక్షుడు శ్రీపతి సతీష్, టి ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షుడు రవీందర్, రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్, ఆరీఫ్, అజ్మీర రాజునాయక్, బండారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మీడియా కమిటీ చైర్మన్ గా టి.ప్రకాష్ రెడ్డి

మీడియా కమిటీ చైర్మన్ గా టి.ప్రకాష్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పార్టీ సమన్వయ కర్త కంభంపాటి రాంమోహన్ లకు టి.ప్రకాష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



# కరీంనగర్ లో ఇంటింటికి తెలుగుదేశం

తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంల జోరుగా జరుగుతుంది. సభ్యత్వ నమోదు ఊపందుకుంది. నియోజకవర్గ ఇంచార్జిలు, పరిశీలకులు కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. టిడిపి శ్రేణులు సైతం కార్యక్రమాన్ని విజయవంతం చేసేనందుకు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. కరీంనగర్ నగరంలోని 51, 52వ డివిజన్లలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని కలీంనగర్ నియోజకవర్గ కో- ఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.కె.నసీర్, ఇట్ల మల్లేషం, ఎం.డి. అబ్దుల్ రహీంఖాన్.ఎస్.కె. మౌలాలి.ఎస్.కె. సాజిద్ తదితరులు పాల్గొన్నారు .

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com